# వాస్తవం

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

సోమవారం
09.02.2026

డెయిలీ. కామ్

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి


## రెండు రోజులు వైన్సులు,బార్లు బంద్



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణలోని అన్ని మున్సిపాలిటీలలో రెండు రోజుల పాటు వైన్సులు, బార్లు బంద్ కానున్నాయి. నేటిసాయంత్రం 5 గంటల నుంచి 11 వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మద్యం దుకాణాలను మూసివేయాలని ఎన్నికల, ఆబ్కారీ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా 13వ తేదీ ఫలితాల నేపథ్యంలో వైన్స్, బార్లు బంద్ చేస్తున్నామని వివరించారు.

# బీఆర్ఎస్ అంటేనే బ్లాక్మెయిల్

## ఫోన్‌ట్యాపింగ్‌తో వందలకోట్ల దోపిడీ

- బీఆర్ఎస్ ఎకౌంట్‌లో 1500 కోట్లు ఎవడబ్బ సొమ్ము
- వ్యాపారులను బెదిరించి భూములను రాయించుకున్నారు
- కేసీఆర్,కేటీఆర్ జైలుకు పోకుండా కాపాడుతున్నది కిషన్ రెడ్డే
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కేసీఆర్ దత్తపుత్రుడు
- కేసీఆర్,కేటీఆర్‌లను జైలుకు పంపేవరకు కిషన్‌రావు అనే పిలుస్తం
- భూపాలపల్లిలో సీఎం రేవంత్ రెడ్డి ధ్వజం

కిషన్ రెడ్డి నల్లికుంట్ల మాటలు మాట్లాడుతున్నాడు. ఫెవికాల్ బంధం తో బీఆర్ఎస్ నాయకులు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులను కిషన్ రెడ్డి కంచె వేసి కాపాడుతున్నాడు.. అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్, కేటీఆర్, హరీస్ రావును అరెస్టు చేసే వరకు కల్వకుంట్ల కిషన్ రావు అనే పిలుస్తాం. కేసీఆర్‌కు దత్తపుత్రుడు కిషన్ రెడ్డి. ఫోన్ ట్యాపింగ్‌తో ప్రతిపక్ష నాయకులు, జర్నలిస్టులు, జడ్జిలు, సినీతారలను వదలలేదు.




- రాష్ట్రంలో ఏ జిల్లాను తొలగించం
- భూపాలపల్లి జిల్లాను రద్దు చేస్తారని తప్పుడు విష ప్రచారం
- కొత్త జిల్లాల ఏర్పాటు ప్రభుత్వ పరిశీలనలో లేవు
- జిల్లాల పునర్విభజన పైన ఆలోచన చేస్తాం
- సింగరేణి కార్మికుల మెడికల్ అన్ ఫిట్ బోర్డును రద్దు చేస్తాం
- విష ప్రచారం చేసే వారిని మోకాలిపైన కూర్చోబెట్టాలి
- 217 డిస్మిస్ కార్మికుల సమస్యను పరిష్కరిస్తాం

భూపాలపల్లి జిల్లాను రద్దు చేస్తారని తప్పుడు విష ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రంలో ఏ జిల్లాను తొలగించడం కాని, కొత్త జిల్లాను ఏర్పాటు చేయడం కాని ప్రభుత్వ పరిశీలనలో లేవు. జిల్లా పునర్విభజన పైన అందరి అభిప్రాయాలు తీసుకుని, అసెంబ్లీలో చర్చ చేసి న తర్వాత దీని పైన ఆలోచన చేస్తాం. కుట్రలు, కుతంత్రాలతో విష ప్రచారాలు చేస్తున్నవారిని గమనించాలి.. అని అన్నారు. భూపాలపల్లి జిల్లా ఎక్కడికి పోదు.. తాత్కాలిక రాజకీయ ప్రయోజనం కోసం తప్పుడు ప్రచారం చేస్తున్నారు.సింగరేణి కార్మికులకు సంబంధించిన మెడికల్ అన్ ఫిట్ బోర్డును రద్దు చేస్తాం. సింగరేణి వారసత్వ ఉద్యోగాలపైన కొందరు విష ప్రచారం చేస్తున్నారు. మెడికల్ బోర్డు పైన విష ప్రచారం చేసే వారిని మోకాలిపైన కూర్చోబెట్టాలి.

# ఫోరెన్సిక్ ల్యాబ్ అగ్ని ప్రమాదం వెనుక కుట్ర

- కుట్రపై కేంద్రం నిగ్గుతేల్చాలి..రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించాలి
- బుద్ధ బిల్డింగ్‌లో మంటలు ఆర్పేందుకు మూడు గంటలు పట్టిందా..
- మేమంతా మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఉండగా రేవంత్ రెడ్డి ఈ కుట్ర
- దొంగతనం చేసి దొరికిపోవడం రేవంత్ రెడ్డికి అలవాటే
- ఓటుకు నోటు కేసు విచారణ న్యాయస్థానంలో తుది దశకు వచ్చింది
- చివరి దశలో ఆధారాలు మాయం చేయడానికి పన్నిన కుట్ర
- చలికాలంలో ఎక్కడైనా అగ్ని ప్రమాదాలు జరుగుతాయా ?
- ఫోరెన్సిక్ ల్యాబ్ అగ్ని ప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

మీడియాను మేనేజ్ చేసి తిమ్మిని బమ్మి చేశారు




ఫోరెన్సిక్ ల్యాబ్ అగ్ని ప్రమాదం వెనుక కుట్ర ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుమానం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డినే ల్యాబ్‌ను తగులబెట్టించాడని ప్రజలంతా భావిస్తున్నారని తెలిపారు. ఆధారాలు నాశనం చేసి కేసు నుంచి బయటపడాలని రేవంత్ రెడ్డి స్వయంగా కుట్ర పన్ని ఫోరెన్సిక్ ల్యాబ్‌లో ఆధారాలు లేపేసిందని విమర్శించారు.

## ఇంగ్లండ్ కష్టంగా..

## 4 పరుగుల తేడాతో గెలుపు..

# పోరాడి ఓడిన నేపాల్




## 1.25 కోట్ల హిందువులకు

# అండగా నిలబడతాం

## బంగ్లాదేశ్‌కు ఆర్ఎస్ఎస్ చీఫ్ హెచ్చరిక

**ముంబై:** బంగ్లాదేశ్‌లో హిందువులు ఎదుర్కొంటున్న పరిస్థితిపై రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ గట్టి సంకేతాలు ఇచ్చారు. అక్కడి హిందువులంతా ఏకం కావాలని, తమ హక్కుల కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. 'సంఘ్ ప్రయాణం.. కొత్త దిగంతాలు' అనే అంశంపై ముంబైలో ఆదివారం నాడు చేపట్టిన రెండ్రోజుల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనా ఆ దేశాన్ని విడిచిపెట్టడంతో అక్కడి హిందువులపై జరుగుతున్న అమానుష దాడులు, హత్యాకాండలపై ఆయన మాట్లాడారు. బంగ్లాదేశ్‌లో హిందువులు గణనీయంగా ఉన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని, అక్కడ ఉంటున్న 1.25 కోట్ల మంది హిందువులు సమష్టి బలంతో రాజకీయ వ్యవస్థను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని, వ్యక్తిగత భద్రత, సంక్షేమానికి ఢోకా లేకుండా చూసుకోవాలని సూచించారు. 'ఇప్పటికి కూడా 1.25 కోట్ల హిందు



వులు అక్కడున్నారు. వాళ్లు తమ భద్రత, ప్రయోజనాలను కాపాడుకుకోవాలంటే ఐక్యంగా ఉండాలి. ఈసారి ఎట్టి పరిస్థితిల్లోనూ పారిపోయేది లేదని, బలంగా నిలబడి పోరాడతామని నిశ్చయించుకోవడం మంచిపరిణామం. ఇప్పుడు పోరాడదలిస్తే సమష్టి పోరాటం అనివార్యం. వాళ్లు ఎంత తర్వగా ఏకమైతే అంత మంచిది' అని మోహన్ భాగవత్ సూచించారు. 'హిందువులు ప్రస్తుతం తమకున్న బలంతో తమ పరిస్థితులను మెరుగుపరుచుకోవచ్చు. ఇది సాధించే విషయంలో ఇక్కడుంటున్న మనం, ప్రపంచ దేశాల్లో ఉంటున్న హిందువులు తమకున్న పరిధిలకు లోబడి వారికి చేయాల్సిందంతా చేయాలి. ఇందుకు నేను గ్యారెంటీ ఇస్తున్నాను' అని మోహన్ భాగవత్ స్పష్టం చేశారు.

# మార్చి 31కల్లా నక్సలిజం అంతం

## స్పష్టం చేసిన హోంమంత్రి అమిత్ షా



**రాయ్‌పూర్ :** దేశంలో వచ్చే మార్చి 31లోపు నక్సలిజాన్ని పూర్తిగా అంతం చేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. మావోయిస్టుల ఏరివేత అంశంపై ఛత్తీస్‌ఘడ్ రాజధాని రాయ్‌పూర్‌లో ఆదివారం నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 31లోపు నక్సలిజాన్ని పూర్తిగా తుడిచివేస్తామన్నారు. వామపక్ష తీవ్రవాదానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు సత్ఫలితాలిస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రాంతంలో మావోయిస్టుల నిధులను అడ్డుకోవడం, లొంగుబాటు చర్యలు, భద్రతాదళాల ఆపరేషన్స్, మౌలిక వసతుల కల్పన వంటి అంశాలు మావోయిస్టుల ప్రభావాన్ని గణనీయంగా తగ్గించాయన్నారు. ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వ అధికా



రులు, భద్రతా దళాలతో ఈ సమావేశం జరిగిందని అమిత్ షా వెల్లడించారు. కొన్నేళ్లుగా నక్సల్స్ కార్యకలాపాలు బలహీనంగా మారాయన్నారు. ఈ సమావేశానికి ఛత్తీస్‌ఘడ్ సీఎం విష్ణు దేవ్ సాయి, డీసీఎం విజయ్ శర్మ, కేంద్ర హోం శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# ఎర్రవల్లిలో బీఆర్ఎస్ గ్రామ శాఖ కమిటీ ఎన్నిక



**మార్కుక్ : వాస్తవం:**
మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామ బీఆర్ఎస్ గ్రామ శాఖ కమిటీ ఎన్నికను ఆదివారం గ్రామ సర్పంచ్ కవితా రాంమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా గోద ఆంజనేయులు యాదవ్ ఉపాధ్యక్షులుగా ఎస్. నర్సింహా రెడ్డి, కమ్మరి బాలాచారి ఎన్నికయ్యారు.ప్రధాన కార్యదర్శిగా నారని శ్రీధర్, కార్యదర్శిగా తుమ్మ మల్లేశం, సంయుక్త కార్యదర్శిగా జహంగీర్ ఎంపికయ్యారు.

**వివిధ విభాగాల అధ్యక్షులుగా..**
బీసీ సెల్ అధ్యక్షుడు : శ్రావణ్ గౌడ్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు : తాడేం సత్తయ్య ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు : ముక్కిడి శ్రీనివాస్,ఎస్టీ సెల్ అధ్యక్షుడు : కూరాకుల బాలేష్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు : ఉస్మాన్ మహమ్మద్, యూత్ వింగ్ అధ్యక్షుడు : ముక్కిడి గణేష్,యూత్ వింగ్ ఉపాధ్యక్షుడు : సాయికిరణ్ గౌడ్ యూత్ వింగ్ ప్రధాన కార్యదర్శి : కుమ్మరి గణేష్, సోషల్ మీడియా అధ్యక్షుడు : నందు గౌడ్..కార్యవర్గ సభ్యులుగా చాకలి మంకేష్, ఆవులకడి పరుశరామ్, చింతకా యల భాస్కర్, కమ్మరి కృష్ణ, బలింపురం రాజు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ కవితా రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, పార్టీ బలోపేతానికి అందరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులను నాయకులు అభినందించారు.

# వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం



**వాస్తవం : చందుర్తి**
చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం కళ్యాణం వైభవంగా నిర్వహించారు.విశ్వనామా సంవత్సర మాఘ సప్తమి ఉదయం గంటలకు కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. కళ్యాణ వేడుకలకు గ్రామస్తుల కాకుండా గ్రామాలు నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఆలయ శాశ్వత కమిటీ చైర్మన్ జెపి రావు, గ్రామ సర్పంచ్ చిలుక మల్లేశ్వరి -అంజిబాబు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఈ కల్యాణ వేడుకలకు గ్రామస్తుల కాకుండా చుట్టపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారి కల్యాణాన్ని తిలకించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

# మున్సిపోల్స్‌కు సర్వం సిద్ధం

**అధికారులు, సిబ్బందికి శిక్షణ పూర్తి**

**పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్**

**జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**
రాజన్న సిరిసిల్ల జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లాఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ వెల్లడించారు. ఎన్నికలకు సంబంధించి అధికారులు, సిబ్బంది నియామకం, శిక్షణ పూర్తి చేశామని తెలిపారు.మున్సిపల్ ఎన్నికల కోడ్ విడుదల అయిన వెంటనే జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పక్కా ప్రణాళిక ప్రకారం.. అధికారులు సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు కార్యాచరణ రూపొందించి, పూర్తి చేశారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. సిరిసిల్ల, వేములవాడలోని స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్ చెక్ పోస్టులను జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పలుమార్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం నిబంధన ప్రకారం ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇప్పటికే శిక్షణ ఇచ్చారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అలాగే సర్వీస్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించారు. సిరిసిల్ల, వేములవాడలోని మున్సిపల్ కార్యాలయాల్లో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి.. కావలసిన ఫారాలను అందుబాటులో ఉంచి ఓటు హక్కు వినియోగించుకునేలా సౌకర్యాలు కల్పించారు. జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలు ఉన్నాయి. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో మొత్తం 39 వార్డులు, వేములవాడ మున్సిపల్ పరిధిలో 28 వార్డులు ఉన్నాయి. మొత్తం కలిసి 67 వార్డులు ఉన్నాయి. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 117, వేములవాడ మున్సిపల్ పరిధిలో 58 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.రెండు మున్సిపాలిటీలో కలిపి 1,22,836 మొత్తం



ఓటర్లు ఉన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశారు.ఓటు హక్కు వినియో గించుకోవడానికి ఓటరు జాబితాలో పే రుండి .. ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) కాకుండా ఈ కింద చూపిన ప్ర త్యామ్నాయ ఫొటో ఐడీలలో దేనినైనా ఒకటి పోలింగ్ సిబ్బందికి చూపి తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు.

# మర్కుక్‌లో కొనసాగుతున్న కేసీఆర్ కప్ క్రికెట్ పోటీలు




**మర్కుక్ : వాస్తవం :**
మండల కేంద్రం మర్కుక్‌లో గత నాలుగు రోజులుగా కేసీఆర్ కప్ క్రికెట్ పోటీలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఆదివారం జరిగిన మ్యాచ్‌లలో వివిధ గ్రామాల జట్లు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను కనబరిచాయి. ఉత్కంఠభరితంగా సాగిన పోటీల్లో యువ క్రీడాకారులు అద్భుత ఆటతీరుతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. మ్యాచ్‌ల్లో విశేష ప్రతిభ చూపిన క్రీడాకారులకు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డులను నిర్వాహకులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాణి మల్లేశం మాట్లాడుతూ, క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. ఇలాంటి క్రీడా పోటీలు గ్రామీణ యువతకు మంచి వేదికగా నిలుస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్ గౌడ్, క్రీడాకారులు, తదితరులు ఉన్నారు.

# మహిళా సాధికారతే బీజేపీ లక్ష్యం

**నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ డాక్టర్ చెన్నమనేని వికాస్**

**వాస్తవం : వేములవాడ**
వేములవాడ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ దీప పట్టణంలోని 11వ,23వ, 9వ, 3వ వార్డుల్లో జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఆయా వార్డుల ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని వారి సమస్యలను తెలుసుకున్న ఆయన, బీజేపీ అధికారంలోకి వస్తే పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం ఖాయమని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా 11వ వార్డు బీజేపీ అభ్యర్థి ద్వారక శ్రీదేవి,23వ వార్డు అభ్యర్థి బోనాల సాగ రిక ,9వ వార్డు బీజేపీ అభ్యర్థి శాతాని అనూష,3వ వార్డు బీజేపీ అభ్యర్థి చిట్యాల లక్ష్మి ఘన విజయం సాధించేలా ప్రజలు ఆశీర్వదించాలన్నారు.వార్డు అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, మహిళా సాధికారతే లక్ష్యంగా బీజేపీ పనిచేస్తుందని పేర్కొంటూ, బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.





# గురుకుల ప్రవేశానికి ఉచిత నమూనా పరీక్ష



**వాస్తవం : సిరిసిల్ల:** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సెలెస్టియల్ స్కూల్ లో లక్ష్మీ సంకల్ప అకాడమీ ఆధ్వర్యంలో 5వ తరగతి గురుకుల ప్రవేశానికి ఉచిత నమూనా పరీక్ష ను ఆదివారం నిర్వహించారు.జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బుర్ర రాధాకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ .....ఏ పరీక్ష లోనైనా విజయం సాధించాలంటే శిక్షణతో పాటు క్రమశిక్షణ అవసరమని తెలిపారు. అకాడమీ చైర్‌పర్సన్ కె స్నేహవినయ్ విద్యార్థులను అభినందించి, వారి భవి ష్యత్తుకు ఇది మంచి అవకాశం అని పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో అకాడమి డైరెక్టర్ రాజ్‌కుమార్‌తో పాటు నరేందర్, సందీప్, వెంకటేష్ పాల్గొన్నారు.

# 28వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి మాధవి లత ప్రచారం

**వాస్తవం : వేములవాడ**

వేములవాడ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ తరపున ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బలపరిచిన 28వ వార్డు అభ్యర్థి గోపన్నగారి మాధవి లత గడపగడప ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవి లత మాట్లాడుతూ, అధికారం కోసం కాదు అభివృద్ధి లక్ష్యంగానే ప్రజల ముందుకు వచ్చానని అన్నారు. తాను చిన్నప్పటి నుంచి ఇదే 28వ వార్డులో నివసిస్తూ పెరిగానని, ఎంత మంది నాయకులు, వార్డు సభ్యులు గెలిచినా ఈ వార్డుకు మాత్రం సరైన అభివృద్ధి జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న చిన్న గల్లీల్లో మ్యాన్‌హోల్స్‌పై బిళ్ళలు లేకపోవడంతో రాత్రి వేళల్లో ప్రజలు ప్రమాదాలకు గురైన సంఘటనలు నేటికీ కళ్ల ముందు కనిపిస్తున్నాయని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని 28వ వార్డును అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. తాను గెలిస్తే 24 గంటలు వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ తాగునీరు, పారిశుద్ధ్యం, వీధిలైట్లు, రోడ్లు తదితర మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు ప్రజలు తమ ఓటుతో ఎంతో మందిని గెలిపించారని, ఈ ఒక్కసారి గోపన్నగారి మాధవి లతకు అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపి స్తానని వార్డు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా
# శ్రీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ దేవి జాతర మహోత్సవాలు



**వాస్తవం : కుత్బుల్లాపూర్ టౌన్**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని సూరారం కట్ట మైసమ్మ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర సందర్భంగా ఆదివారం ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు స్థానిక మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,ఎన్ఎస్ యుఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కూన రాఘవేందర్ గౌడ్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం జాతర నిర్వహణకు సంబంధించి పోలీస్ శాఖ మరియు మున్సిపల్ శాఖలు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించి, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక డివిజన్ కాంగ్రెస్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛాయుత ఎన్నికలకు ఫ్లాగ్ మార్చ్

**ప్రశాంత వాతావరణంలో ఎన్నికలకు ప్రజలు పోలీసులకు సహకరించాలి**

**వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి**

**వాస్తవం : ఆర్ సి ఇంచార్జ్**



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు వేములవాడ మున్సిపల్ పరిధిలో జిల్లా పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ......ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడానికి ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల ప్రకారం స్వేచ్ఛాయుతగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఎన్నికలు నిర్వహిస్తామన్నారు.ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పక పాటించాలని, ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. వేములవాడ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పటిష్ట పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ఓటర్లను ప్రలోభాల కు గురి చేసే విధంగా అక్రమ మద్యం, డబ్బు,ఇతర వస్తువులు రవాణా చేస్తే పోలీస్ వారికి సమాచారం అందించాలన్నారు. ఫ్లాగ్ మార్చ్‌లో టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్,ఆర్.ఐ సురేష్,, ఎస్.ఐలు రామ్మోహన్, రాజు,శ్రావణ్ యాదవ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గ్రామ దేవత పండుగ

**ఆకట్టుకున్న పోతరాజులు**

**వాస్తవం : లక్ష్మణ చందా**



లక్ష్మణచంద మండలంలోని మునిపెల్లి గ్రామంలో ఘనంగా గ్రామ దేవత పెద్ద పండుగను జరుపుకున్నారు.ఈ పండు గను ముఖ్యంగా ఊరి గ్రామస్తులు పాడి పశువులు పంటలు అన్ని సమృద్ధిగా ఉండాలని ఘనంగా నిర్వహించారు. ఈ పండగను గురువారం రోజున బండారు వేసి శనివారం రోజున రాత్రి 9 గంటలకు మొదలుకొని ఆదివారం ఉదయం 11 గంటల వరకు పండగ కార్యక్రమం సాగింది. పండగ పురస్కరించుకొని శనివారం రోజున రాత్రి 11 గంటల నుం డి ఇతర గ్రామాల వారు ఊరులోకి రాకుండా గ్రామంలో ఉన్నవారు బయటకు పోకుండా ఉదయం 11 గంటల వర కు గ్రామాన్ని కట్టడి చేసి పండగను నిర్వహించారు. ఆది వారం ఉదయం పోతరాజులు నృత్యాలు చేస్తూ అంగరంగ వైభవంగా సారుగమ్మ గ్రామ దేవత అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పోతరాజులు గ్రామ సర్పంచ్ సునీత గంగాధర్, ఉపసర్పంచ్ రంజిత్ రెడ్డి, ఆయిండ్ల భూపాల్ రెడ్డి ,మాజీ సర్పంచ్ నూతికాడి రాజారెడ్డి, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

# వైభవంగా యాలల మల్లిఖార్జున స్వామి జాతర

**భక్తి శ్రద్ధలతో బోనాలు,నైవేద్యాల సమర్పణ**

**వాస్తవం : చిరుమామిడి:**



మండలంలోని నవాబుపేటలో ఆదివారం యాలాల మల్లిఖార్జున స్వామి జాతరను గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.ఈ జాతర ఉత్సవం సందర్భంగా గ్రామంలోని యాదవ కులస్తులు నవాబుపేట నరసింహ స్వామి గుట్ట వద్ద వెలసిన మల్లిఖార్జున స్వామి ఆలయంకు వద్ద భక్తి శ్రద్ధలతో తరలివచ్చి బెల్లం పానకంతో వండిన బోనాలను వారి ఇష్టదైవానికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

**ఘనంగా మల్లికార్జున స్వామి జాతర**

మండలంలోని మల్లన్న పేట గ్రామంలో జరుగుతున్న మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి.భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి బెల్లం పానకంతో వండిన బోనాలను ఇష్ట దైవానికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.శివసత్తుల పూనకాలు,ఒగ్గు పూజారుల ఢమరుకనాదాలు,భక్తుల మల్లన్న నామస్మరణలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి.ఒగ్గు పూజారుల ఆధ్వర్యంలో భక్తులు మల్లన్న పట్నాలు వేసి ఒగ్గు కథల మల్లన్న చరిత్ర వివరించారు.ఈ జాతర ఉత్సవానికి చుట్టు పక్కల గ్రామాల భక్తులు ప్రజలు వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.జాతర సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన మహా అన్న ప్రసాద కార్యక్రమంలో కూడా భక్తులు ప్రజలు పాల్గొన్నారు.ఈ జాతర ఉత్సవంలో యాదవ సంఘం అధ్యక్షుడు పోతరవేణి నర్సయ్య,ఉపాధ్యక్షుడు మద్రి రాజయ్య,



కార్యదర్శి ఆసర సంజీవ్,డైరెక్టర్లు మద్రి ఐలయ్య,నరేందర్,పోతరవేణి కనుకవ్వ, తోట్ల తిరుమల,సర్పంచ్ దంపతులు గూళ్ళ రజిత రాజు,ఆయా వార్డు మెంబర్లు,గ్రామస్తులతో పాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

# క్యాతన్‌పల్లిలో ఎంపీ గడ్డం వంశీ ప్రచారం



**వాస్తవం : రామకృష్ణాపూర్ టౌన్**

క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలోని 17వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చంద్రగిరి లావణ్యకి మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ, క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలోని 17వ వార్డు అభ్యర్థి చంద్రగిరి లావణ్య చేతి గుర్తు కి ఓటు వేసి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.పిల్లల భవిష్యత్తు బాగుండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం యంగ్ ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను వందల కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని, ఇది యువతకు మంచి అవకాశాలు కల్పించే గొప్ప ముందడుగు అని తెలిపారు.యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో సింగరేణి సంస్థకు సంబంధించిన అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నామని, గత ఆరు నెలల్లో తీసుకున్న నిర్ణయాల వల్ల అప్పుల విషయంలో కొంత స్థిరత్వం సాధించామని అన్నారు.17వ వార్డులో నివసిస్తున్న ప్రజలకి ఇళ్ల పట్టాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు.

# కరాటేతో ఆత్మరక్షణ

**వాస్తవం : వేములవాడ:**

ఒకినవ స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో వేములవాడ బీసీ సాధికారిత సంఘం సహకారంతో వేములవాడ బైపాస్ రోడ్డులోని శ్రీనివాస కళ్యాణ మండపంలో ఆదివారం ఉత్తర తెలంగాణ 5 లెవల్ జిల్లాల ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్-2026 పోటీలు వైభవంగా నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్, ప్రధాన కార్యదర్శి మాస్టర్ మన్నన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలకు ఉత్తర తెలంగాణకు చెందిన 12 జిల్లాల నుంచి పెద్ద ఎత్తున క్రీడాకారులు హాజరయ్యారు.తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ చైర్మన్ డాక్టర్ ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ....కరాటే విద్య శత్రువుల నుంచి మాత్రమే కాకుండా అనుకోని ప్రమాదాల నుంచి కూడా రక్షిస్తుంది. ఇది యువతలో సాహసాన్ని పెంచి జీవిత సవాళ్లను ఎదుర్కొనే శక్తిని అందిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు పటేల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, బీసీ సాధికారత సంఘం రాష్ట్ర




గౌరవ అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ....కరాటే విద్య విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను చిన్న వయసులోనే మార్షల్ ఆర్ట్స్ వైపు ప్రోత్సహించాలని సూచించారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో లక్ష మందికి కరాటే శిక్షణ ఇవ్వడమే ఈ సంస్థ లక్ష్యం అని తెలిపారు.కరాటే మాస్టర్స్ సంపత్ కుమార్, వసంత్ కుమార్ మాట్లాడుతూ ...కరాటే సాధన ద్వారా శరీరం చురుకుదనం పొందడంతో పాటు ప్రమాద సమయంలో తక్షణ స్పందన సామర్థ్యం పెరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా ఒకినవ స్పోర్ట్స్ కరాటే అకాడమీ చీఫ్ ఆర్గనైజర్ ఎంఏ మన్నన్ మాట్లాడుతూ....సంస్థ స్థాపించి 35 సంవత్సరాలు పూర్తయ్యాయని, ఇప్పటివరకు సుమారు 35 వేల మందికి శిక్షణ అందించామని తెలిపారు. రాష్ట్రంలోని 20 కు పైగా జిల్లాల్లో ఇన్‌స్ట్రక్టర్లు సేవలందిస్తున్నారని చెప్పారు. ఈ చాంపియన్‌షిప్‌లో 100 మంది బ్లాక్ బెల్ట్ క్రీడాకారులు పాల్గొనగా, దాదాపు 500 మందికి పైగా విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, మెండయ్య, సురభి వేణుగోపాల్, రాజిరెడ్డి, జాలిల్, లింగయ్య, రమేష్ పెద్ద ఎత్తున పిల్లలు తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### గడ్డి మందు సేవించి

# యువకుడు మృతి

**వాస్తవం : లక్ష్మణ చందా**



పొట్టపల్లి గ్రామానికి చెందిన పోతుగంటి సాయి క్రిష్ణ వయస్సు. 16 సంవత్సరాలు అను అతనికి రెండు నెలల కిందట ఎడమ కాలు మోకాలికి ఆపరేషన్ చేయడం జరిగింది, అప్పటినుండి అతను ఆరోగ్యం బాగాలేనందును ఇంట్లోనే ఉండేవాడు తేదీ 05.02. 2026 నాడు సాయి క్రిష్ణా ఎవరికి చెప్పకుండా ఇంటి నుండి బయటకు వెళ్లగా అతని అమ్మ పోతుగంటి గోదావరి ఎందుకు బయటకు వెళ్లి ఆవర గా తిరుగుతున్నావు నీ ఆరోగ్యం బాగాలేదు ఇంట్లోనే ఉండొచ్చు అని మందలించగా సాయి క్రిష్ణా రాత్రి సమయమున పొట్టపెల్లి గ్రామ శివారులో రైస్ మిల్ దగ్గర వెళ్లి గడ్డి మం దు తాగినాడు రాత్రి అయినా ఇంటికి రాకపోయేసరికి అత నికి ఫోన్ చేయగా పురుగుల మందు త్రాగిన అని చెప్పగా వెంటనే చికిత్స నిమిత్తం సాయి కృష్ణకు నిర్మల్ నందు దేవేం దర్ రెడ్డి హాస్పిటల్ కి తరలించారు అక్కడ నుండి మెరుగైన చికిత్స కొరకు ప్రభుత్వ ఆసుపత్రి నిర్మల్ కు తరలించారు, ఆదివారం చికిత్స పొందుతూ సాయి కృష్ణ ఉదయం 03.30 సమయంలో మృతి చెందినాడు. మృతుని అమ్మ పోతుగంటి గోదావరి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లుగా లక్ష్మణ చందా ఎస్సై శ్రావణి తెలిపారు.

# ఎల్లారెడ్డిగూడలో ఘనంగా గ్యార్వి షరీఫ్ వేడుకలు

**వాస్తవం : జూబ్లీహిల్స్**

గ్యార్వి షరీఫ్ అనేది సూఫీ సాంప్రదాయంలో ముఖ్యమైన ఉర్సుని( జన్మదిన వేడుక) సూచిస్తుంది. గౌస్ ఏ అజం ( అబ్దుల్ ఖాదిర్ జిలాని) జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ వేడుకలను నిర్వహిస్తారు. తెలంగాణలోని ఆమనగలు వంటి ప్రాంతాలలో ఈ వేడుకలను ఘనంగా జరుపుకుంటారు. అటువంటి సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం సోమాజిగూడ డివిజన్ పరిధిలోని ఎల్లారెడ్డి గూడాలో గ్యార్వి షరీఫ్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో గార్వి షరీఫ్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి సోమాజిగూడ డివిజన్ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ కమిటీ నిర్వాహకుల పిలుపుమేరకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎల్లారెడ్డి గూడా స్థిరనివాసి. యాదయ్య యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వచ్చిన అతిథులకు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. అధ్యక్షుడు మహబూబ్. ఈ కార్యక్రమం శనివారం రాత్రి జండాలతో ర్యాలీ, పూల చెద్దరు సమర్పించి, ఎల్లారెడ్డి గూడా వీధుల గుండా అమీర్పేట వెళ్లే రోడ్డు వరకి ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో యువకులు ఉత్సాహంతో జెండాను పట్టుకొని తిప్పుతూ ప్రార్ధనలు చేస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమం సందర్భంగా జరిగిన పవిత్ర భోజనం (నియాజ్ ) కార్యక్రమంలో వందలాది మంది ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మహబూబ్ మాట్లాడుతూ ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం రభి ఆల్ ఆఖర్ నెల 11 రోజున ఈ కార్యక్రమం జరుపుకుంటామని అందులో భాగంగానే ఈరోజు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. మరుసటి రోజు అయిన ఆదివారం పవిత్ర భోజనం (నియాజ్ ) కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో తన వంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి పాలు పంచుకున్నారు మైనార్టీ లీడర్ మహమ్మద్ నసిర్. ఈ వేడుక లో షేక్ మున్ను, ముజాఫర్, షేక్ ఖాదర్, ఫిరోజ్ పాల్గొన్నారు.





### కొక్కెరకుంటలో

### అక్రమ మట్టి తరలింపంటూ

# తప్పుడు ప్రచారం

**వాస్తవం : రామడుగు**



కరీంనగర్ జిల్లా రామడుగు మండలం కొక్కెరకుంట శివారు పరిధిలోని నా భూమికి సంబంధించిన మట్టిని పోసిన విష యమై తప్పుడు ఆరోపణలపై వివరణకు సంబంధించి తెలి యజేయునది ఏమనగా,నేను వుమ్మెంతల వెంకట సాయి, కొక్కెరకుంట గ్రామ నివాసిని. మా గ్రామ శివారు పరిధిలో నా స్వంత భూమి కలదు. ఆ భూమి వద్ద అభివృద్ధి నిమిత్తం మట్టి పోసుకోవడం జరిగినది.ఇటీవల నా దృష్టికి వచ్చిన సమాచారం ప్రకారం, పై మట్టి పోసిన విషయమై నా అన్న అయిన మాజీ సర్పంచ్ వుమ్మెంతల అభిషేక్ రెడ్డి పై కొం దరు రాజకీయ కుట్ర పన్నారు. తప్పుడు ఆరోపణలు చేస్తు న్నట్లు తెలిసినది. ఈ సందర్భంలో స్పష్టంగా తెలియజేయునది ఏమనగా,పై పేర్కొన్న భూమి పూర్తిగా నా స్వంత భూ మి.ఆ భూమి వ్యవహారానికి నా అన్నకి ఎటువంటి సంబంధం లేదు.అయినప్పటికీ, అనవసరంగా ఆయన పేరును లాగి తప్పుడు ఆరోపణలు చేయడం వల్ల ఆయన పరువుకు భంగం కలిగే అవకాశం ఉన్నది.ఇటువంటి చర్యలు న్యాయ సమ్మతమైనవి కావు.కావున, ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకొని, నా అన్నపై తప్పుడు ఆరోపణలకు తావు లేకుండా తగిన చర్యలు తీసుకోవలసిందిగా అధికారులను కోరుతున్నాను.

# బీఆర్ఎస్‌నుండి కాంగ్రెస్‌లో చేరిక

**ఎనిమిదో వార్డు అభ్యర్థి ప్రగతి శ్రీపాల్ రెడ్డికి యువత మద్దతు**

**వాస్తవం: మరిపెడ:** కూన్య తండా ప్రాంతంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఎనిమిదో వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చూసి కూన్య తండా యూత్ సభ్యులు టీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.బానోత్ కుమార్, భాను తిరుపతి, భానోత్ విజయ్, బానోతు సూర్య, బానోతు బాలి, భానోత్ నరేష్, శ్రీనివాస్, స్టాలిన్ శ్రీనివాస్, రమేష్, సిద్ధు, ధమ శివ, విరన్న, గుగులోతు మన్సూర్, భానోత్ మల్సూర్, డాక్టర్ వెంకన్న, గణేష్, పాండు, వీరేందర్, రాకేష్, లింభ ఆధ్వర్యంలో సుమారు 50 మంది యువత టీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.ఈ కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్వాల ఉపేందర్, ప్రజాపతి గంధసిరి బిక్షపతి, పొస్పం వినయ్, ముదిరెడ్డి నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తోందని తెలిపారు. యువత కాంగ్రెస్ పార్టీలో చేరడం పార్టీకి మరింత బలం చేకూరుస్తుందని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎనిమిదో వార్డులో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.యువత కూడా ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేస్తామని తెలిపారు.



### విజేతకు ట్రోఫీ అందజేసిన మన్నె గోవర్ధన్ రెడ్డి



**వాస్తవం : జూబ్లీహిల్స్:** తెలంగాణ రాష్ట్రం ఖైరతాబాద్ నియోజకవర్గ బి ఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మన్నె గోవర్ధన్ రెడ్డి ఖైరతాబాద్ డివిజన్ టైటాన్స్ నిర్వహించిన అండర్-16 టికెట్ టోర్నమెంట్‌కు నిర్వాహకుల పిలుపుమేరకు ఆదివారం ముఖ్య అతిథిగా హాజరయ్యి మ్యాచ్ మొదలు నుండి చివరి వరకు వీక్షించి, గెలిచిన జట్టుకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, మెడల్ లుతో పాటు ట్రోఫీని అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ గజ్జల ఆనంద్ , యూత్ ప్రెసిడెంట్ వినీత్ కుమార్ , శ్రీను, దీపక్, బాసిత్ బాబు పాల్గొన్నారు.

# వ్యక్తిత్వ వికాసంతోనే విజయ పథం

- విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ అవగాహన

వాస్తవం : దౌల్తాబాద్



వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ, స్పష్టమైన లక్ష్య నిర్ధారణతోనే జీవితంలో విజయాన్ని సాధించవచ్చని వ్యక్తిత్వ వికాస నిపుణులు నాగరాజు అన్నారు. ఆదివారం దౌల్తాబాద్ ప్రభుత్వ బాలుర వసతి గృహంలో వసతి గృహ సంక్షేమ అధికారి వెంకటరమణ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్ లక్ష్యాలను ఇప్పటి నుంచే నిర్దేశించుకొని వాటిని సాధించేందుకు క్రమబద్ధమైన ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. చదువు మాత్రమే కాకుండా వ్యక్తిత్వ వికాసం కూడా సమానంగా అవసరమని, మంచి అలవాట్లు, నైతిక విలువలు, నాయకత్వ లక్షణాలు విద్యార్థుల్లో పెంపొందించుకోవాలని అన్నారు. క్రమబద్ధమైన జీవనశైలి, నిరంతర సాధన, ఆత్మవిశ్వాసం ఉంటే ఏ లక్ష్యమైనా సాధ్యమని పేర్కొన్నారు. రోజువారీ అధ్యయనానికి టైం టేబుల్ రూపొందించుకోవడం, సమయ నిర్వహణపై శ్రద్ధ పెట్టడం, పునరావృత సాధన చేయడం ద్వారా విద్యార్థులు ఉన్నత ఫలితాలు సాధించవచ్చని వివరించారు. సానుకూల ఆలోచనలు, కష్టపడే తత్వం, పట్టుదలే విజయానికి కీలకమని పేర్కొన్నారు.పదో తరగతి విద్యార్థులకు పరీక్షల సమయంలో ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయడానికి అనుసరించాల్సిన పద్ధతులపై సూచనలు ఇచ్చారు. పరీక్షల ముందు సరైన విశ్రాంతి, ఆరోగ్యకరమైన ఆహారం, ధ్యానం, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవడం ద్వారా భయాన్ని దూరం చేయవచ్చని తెలిపారు. అలాగే ప్రతి విద్యార్థి తమ సామర్థ్యాన్ని గుర్తించి దానిని మరింత అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు.వసతి గృహ సంక్షేమ అధికారి వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో ప్రేరణను పెంపొందించి వారి భవిష్యత్ దిశను నిర్దేశించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. వసతి గృహ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వసతి గృహం సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కావాలంటే కారుకే ఓటేయాలి

కాంగ్రెస్‌కు వేస్తే మళ్లీ మోసపోయినట్లే

బీఆర్ఎస్‌తోనే నర్సాపూర్ పట్టణాభివృద్ధి

ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

నర్సాపూర్ : వాస్తవం




ప్రజల సంక్షేమం పట్టణ అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాల్సిందేనని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నర్సాపూర్ నియోజకవర్గ పట్టణ మున్సిపాలిటీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అశోక్ గౌడ్ చంద్ర గౌడ్ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారంలో ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు. గత 10 ఏళ్ల బి ఆర్ ఎస్ పాలనలో వ్యవసాయ సాగునీరు తాగునీరు విద్యుత్ సంక్షేమ పథకాలు మౌలిక వసతులు రంగాలలో చారిత్రాత్మక అభివృద్ధి సాధించిందని ఆయన స్పష్టం చేశారు. ప్రజల అవసరాలే కేంద్రంగా పాలన సాగించిన ప్రభుత్వం బి.ఆర్.ఎస్ ప్రభుత్వమేనని అభివృద్ధి వేగం ఆగకూడదంటే ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బి.ఆర్.ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను ఆమె కోరారు. ప్రచారానికి ప్రజల నుంచి లభిస్తున్న స్పందన చూస్తే బి.ఆర్.ఎస్ విజయం ఖాయమని పార్టీ విజయదశగా దూసుకుపోతుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. 6"7 వార్డులు ప్రచారం నిర్వహించారు 6 నుంచి గెలుపొందిన తమ అభ్యర్థి ఎండి నయూమ్ మద్దీన్ వార్డులో ఆశించిన స్థాయిలో అభివృద్ధి సాధించాడని తెలిపారు. మళ్లీ గెలిపిస్తే అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు తాను అండగా ఉంటానని తెలిపారు. ఏడో వార్డులో సైతం బి ఆర్ ఎస్ హయాంలోని అభివృద్ధి జరిగిందన్నారు ఆమె వెంట అభ్యర్థులు ఎండి నయమొద్దీన్ ఎండి మోహిజ్ పార్టీ నాయకులు శేఖర్ మన్సూర్ తదితరులు పాల్గొన్నారు. కారు గుర్తుకు ఓటు అభివృద్ధికి ఓటు అని అన్నారు.

# చిగురుమామిడిలో పెద్దపులి సంచారం?

## అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ హెచ్చరిక



**వాస్తవం : చిగురుమామిడి:** కోహెడ మండలంలో పెద్దపులి సంచారం వార్త ఇప్పుడు చిగురుమామిడి మండలం స్థానిక గ్రామాలను వణికించేస్తోంది.కొద్దిరోజుల క్రితం సిద్దిపేట ప్రాంతం నుంచి జనగాం వైపు వెళ్లిన పెద్దపులి మళ్లీ అదే మార్గంలో వెనుతిరిగి ప్రస్తుతం కోహెడ సమీప అటవీ ప్రాంతంలో తిష్టవేసినట్లు అటవీ శాఖ అధికారులు గుర్తించారు.పులి కదలికలు చిగురుమామిడి మండల సరిహద్దులకు చేరువలో ఉండటంతో యంత్రాంగం అప్రమత్తమైంది.మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు రానున్న రెండు రోజుల పాటు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప నిర్మానుష్య ప్రాంతాలకు వెళ్లకూడదని అధికారులు గట్టిగా హెచ్చరిస్తున్నారు.ముఖ్యంగా రైతులు పొలాల వద్దకు వెళ్లేటప్పుడు,పశువుల కాపరులు అటవీ ప్రాంతాలకు వెళ్లేటప్పుడు ఒంటరిగా కాకుండా గుంపులుగా వెళ్లాలని అటవీ శాఖ సూచిస్తోంది.గ్రామాల్లో రాత్రి వేళల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అటవీ శాఖ అధికారులు ఇచ్చే సూచనలను ప్రతి ఒక్కరూ పాటించాలని కోరుతున్నారు. మీ ప్రాంతంలో ఎక్కడైనా పులి అడుగుజాడలు కనిపించినా లేదా పశువులపై దాడి జరిగినట్లు గమనించినా ఏమాత్రం ఆలస్యం చేయకుండా అటవీ శాఖ వారి సెల్ నెంబర్ 92477 405 25కు వెంటనే సమాచారం అందించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజలు భయాందోళన చెందకుండా అప్రమత్తంగా ఉండి అధికారులకు సహకరించాలని కోరారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన నాగుల మహేష్ అనే యువకుడు అనారోగ్యంతో కరీంనగర్లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడు నిరుపేద కుటుంబం కావడంతో స్థానిక గ్రామ యువకులు స్పందించి 24,000 రూపాయలు చందాగా చేసి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంజుల మహేష్ ,వార్డు మెంబర్లు గంగుల నాగమల్లేశం, అనుపాల రమ్య ,అది మల్లేశం ,ఉగిలే వరలక్ష్మి శ్రీనివాస్ ,ఉగిలే లక్ష్మి తిరుపతి, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ ఉగిలే సత్యం , గ్రామస్తులు బామండ్ల మల్లేశం, సంఘ నరేష్ ,బోరుగాయ ప్రసాద్ ,పుల్లూరి జెలందర్, చిగుర్ల మల్లేశం పాల్గొన్నారు.

# కిరాణా షాపుల్లో సిగరెట్లకు అధిక ధరలు

**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు రాచర్ల, గొల్లపల్లి, బొప్పాపూర్. తదితర గ్రామాల్లో కొన్ని కిరాణా షాపుల యజమానులు సిగరెట్లను ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు వినియోగదారులు ఆరోపిస్తున్నారు.ప్రస్తుతం బ్లాక్ మార్కెట్ పేరిట ఒక సిగరెట్ డబ్బాపై ఎమ్మార్పీ కంటే రూ. 15 నుంచి రూ.20 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని సమాచారం. దీంతో వినియోగదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఇది చట్ట విరుద్ధమని, వెంటనే సంబంధిత విజిలెన్స్, సివిల్ సప్లై అధికారులు తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే నిల్వలు ఉన్నా కావాలనే ధరలు పెంచి అమ్ముతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా

బోల్తా పడ్డ ట్రాక్టర్ కింద చిక్కుకున్న లేబర్

టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీనుబాబు పోలీసుల సమన్వయంతో రక్షణ చర్యలు



**వాస్తవం:మంథని :** మంథని మున్సిపాలిటి పరిధిలోని గంగపూరి సమీపంలో ఆదివారం మంథని నుంచి సిద్దపల్లి వైపు సిమెంట్ బ్రిక్స్ లోడ్ తో వెళ్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి పొలంలో పడిపోయింది. ఈ ప్రమాద సమయంలో అదే మార్గంలో వెళ్తున్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు అక్కడ ఆగారు.పోలీస్ అధికారుల సమన్వయం చేసుకుని జేసిబిని తెప్పించి, ట్రాక్టర్ కింద ఇరుక్కున్న లేబర్ ను క్షేమంగా బయటకు తీయడంలో కీలక పాత్ర పోషించారు.అనంతరం గాయపడిన వ్యక్తికి మెరుగైన వైద్యం అందేలా మంథని ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్‌తో ఫోన్ లో మాట్లాడి,అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో...

# దోచుకున్న కేసీఆర్‌కు బుద్ధి చెప్పాలి

**- త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డితో నిర్వాసితులకు పెండింగ్ ప్యాకేజీలు వర్తింప చేస్తాం**

**- గజ్వేల్ మున్సిపల్ అభివృద్ధికి అడిగినన్ని నిధులు ఇస్తాం**

**- రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**

**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి :**

కాళేశ్వరశీ ప్రాజెక్టు నిర్మాణంతో దోచుకున్న కేసీఆర్‌కు గజ్వేల్ ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్నికల ఇన్చార్జి కూన శ్రీశైలం గౌడ్, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, డిసిసి అధ్యక్షులు ఆంక్షా రెడ్డితో కలిసి ఆదివారం గజ్వేల్, నిర్వాసిత గ్రామాలలో ఆయన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నట్లు తెలిపారు. అయితే ప్రాజెక్టుల నిర్మాణంతో సర్వం కోల్పోయిన ముంపు బాధితులను అన్ని రకాలుగా ఆదుకుంటామని, ఈ అంశం ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి దృష్టిలో ఉన్నట్లు చెప్పారు. అయినప్పటికీ తన వంతు ప్రయత్నంగా సమస్యలన్నింటికీ కృషి



చేయడంతో పాటు వారిని అన్ని రకాలుగా ఆదుకునే ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నారు. కెసిఆర్, హరీష్ రావుల తప్పుడు నిర్ణయాలతో మల్లన్న సాగర్ ముంపు గ్రామాల ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. మల్లన్న సాగర్ పేరుతో బిఆర్ఎస్, కాళేశ్వరం పేరుతో రాష్ట్రాన్ని అందినంత దోచుకున్నట్లు స్పష్టం చేశారు. అసెంబ్లీకి, ప్రజల మధ్యకు రాని కెసిఆర్ అభివృద్ధి పేరిట రూ వేల కోట్లు దండుకోగా, కమిషన్ల కోసం కాంట్రాక్టర్లకు మాత్రం కట్టబెట్టినట్లు విమర్శించారు. కాగా రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లలా పరుగులు పెడుతుండగా, ఆరు గ్యారెంటీల్లో భాగంగా వివిధ పథకాలను పేదలకు వర్తింపజేస్తున్నట్లు స్పష్టం చేశారు. నియోజకవర్గ కార్యకర్తల కృషితో సర్పంచులను గెలిపించుకున్నట్లుగానే, గజ్వేల్ మున్సిపల్ ను దక్కించుకుందామని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందజేస్తామని, రూ 21 వేల కోట్లను మహిళా సంఘాల సభ్యులకు అందజేస్తుండగా, ఉచిత బస్సు కోసం రూ 9 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. గజ్వేల్ అభివృద్ధికి అడిగిన అన్ని నిధులు ఇస్తుండగా, ఇటీవల రూ 18 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే మహిళల కోసం రూ 50 వేల కోట్లతో అడ్వాన్స్ టెక్నాలజీ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తుండగా, గ్రామాల్లోని పేదలకు ఇండ్ల నిర్మాణానికి నిధులు, అంతేకాకుండా సన్న బియ్యం ఇవ్వడంతో పాటు ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరి చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మాజీ ఎంపీపీ మోహన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొనగారి రాజు తదితరులు పాల్గొన్నారు



# ప్రాణాలు పోతేనే స్పందిస్తారా?

**నిర్లక్ష్యంగా గ్రానైట్ బండ రాళ్ళ తరలింపు**

**అదుపుతప్పి గ్రానైట్ రాళ్ళ బోల్తా**

**వాస్తవం : చిగురుమామిడి:**

గ్రానైట్ బండ రాళ్లను లారీల ద్వారా తరలిస్తున్న క్రమంలో చోటు చేసుకుంటున్న సంఘటనలు,గ్రానైట్ యాజమాన్యాల నిర్లక్ష్య ధోరణి రహదారిలో ప్రయాణికులు వాహనదారులకు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.సరైన భద్రతా చర్యలు తీసుకోకుండా,నిబంధనలకు విరుద్ధంగా గ్రానైట్ రాళ్ళ రవాణా చేస్తుండడంతో భారీ బండ రాళ్లు మండల పరిధిలో రోడ్లపై తరచుగా పడిపోతూ ప్రమాదాలకు దారితీస్తున్నాయి. ఆదివారం సీతారాంపూర్ సమీపంలో జరిగిన ఘటన స్థానికులను భయభ్రాంతులకు గురిచేసింది. గ్రానైట్ లారీలపై అధిక లోడ్ వేసి,గ్రానైట్ బండ రాళ్ళు పడిపోకుండా తగిన చర్యలు తీసుకోకపోవడం వల్ల ఈ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.ముఖ్యంగా ఉదయం,సాయంత్రం రద్దీ సమయాల్లో ఈ లారీలు రహదారులపై ప్రయాణించడంతో ద్విచక్ర వాహనదారులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గతంలో సుందరగిరి, సీతారాంపుర్,చిన్న ముల్కనూరు గ్రామాల సరిహద్దుల్లో పలుమార్లు గ్రానైట్ రాళ్లు అకస్మాత్తుగా రోడ్డుపై పడిపోవడంతో వాహనాలు హఠాత్తుగా ఆగిపోవడం,ఒకదానికి మరోటి ఢీకొన్న పరిస్థితులు నెలకొన్నాయి.ఏ చిన్న అప్రమత్తత లోపించినా ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందని ప్రయాణికులు వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు,ఆసుపత్రులకు వెళ్లే రోగులు, వివిధ పనుల నిమిత్తం వెళ్లే వారు రహదారిలో ప్రాణాల్ని అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి భయాందోళన చెందుతున్నా రు. ఘటనలపై సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి, గ్రానైట్ రవాణాపై కఠిన నియంత్రణ చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లారీలకు తప్పనిసరిగా భద్రతా నిబం ధనలు అమలు చేయడంతో పాటు, నిర్లక్ష్యంగా వ్యవహరించే లారీ యజ మానులు,డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇలాంటి సంఘటనలు పదేపదే పునరావృతం అవుతున్నప్పటికీ,సంబంధిత అధికారులు గ్రానైట్ యాజమా న్యంపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల ప్రాణ భద్రతకు ముప్పు కలిగించే ఈ తరహా ఘటనలను అరికట్టకపోతే పెద్ద ప్రమాదం తప్పదని పలువురు హెచ్చరిస్తున్నారు. కాగా ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు.అయితే భవిష్యత్తులో ఏదైనా పెద్ద ప్రమాదం జరిగితే దానికి బాధ్యత ఎవరిది?అనే ప్రశ్నలు ప్రజల్లో తలెత్తుతున్నాయి. మండల ప్రజల భద్రత కోసం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు స్పష్టం చేస్తున్నారు.

# కాసాలలో అసైన్డ్ భూములు కబ్జా

**ప్రభుత్వం భూములను కాపాడలేని రెవెన్యూ యంత్రాంగం**

**ప్రభుత్వం భూముల చుట్టూ ఫెన్సింగ్ అండ్ బిల్డింగ్స్**

**అసైన్మెంట్ భూముల్లో అరటి తోట మామిడి చెట్లు**



**హత్నూర : వాస్తవం**

పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములు అన్యాక్రాంతమవుతున్నాయి. లీజు విక్రయాల పేరుతో బాండ్ పేపర్ల రాసుకొని అప్పనంగా నొక్కేస్తూన్నారు. అధికారులు తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. హత్నూర మండలంలో కాసాలలో ఈ వ్యవహారం నిరాటకంగా సాగుతోంది. కాసాల గ్రామం హత్నూర మండలంలోని పెద్ద శివారి ఇక్కడే 336 – సర్వే నెంబర్లు లో 224 ఎకరాల భూములో 200 మందికి పైగా లబ్ధిదారులు ఉన్నారు. గ్రామానికి చెందిన అర్హులైన పేదలకు ప్రభుత్వం గతంలో అసైన్డ్ చట్టం ద్వారా కేటాయించగా కాస్తు చేస్తూ వచ్చారు. ప్రస్తుతం ఆ భూములు శిరస్తి వ్యాపారుల చేతిలోకి వెళ్లాయి. దీనికి ప్రధాన సూత్రధారులు రెవెన్యూ ఆఫీసర్లు కారణం అంటున్న బహిరంగంగా ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. పలు మార్లు కంప్లైంట్లు రాతపూర్వకంగా ఇచ్చిన పట్టించుకోని హత్నూర రెవెన్యూ యంత్రాంగం గత ప్రభుత్వం నిరుపేదలకు కేటాయించిన భూమి ప్రభుత్వం నిరుపేదలకు ఇచ్చిన పట్టేదారి ఉన్నారా?.. లేదా ఇతరులు ఉన్నారా?..అని చెప్పిన పట్టించుకోని రెవెన్యూ యంత్రాంగం ప్రభుత్వం అసైన్ భూములు అమ్మిన కొన్న చట్టరీత్యా నేరమని తెల్చి చెప్పిన ప్రభుత్వం అసైన్మెంట్ భూములు పట్టాగా ఎలా మారుతున్నాయని అంటున్నారు. బడ రియల్ ఎస్టేట్ వ్యాపారులు లాయర్లతో 99 ఏళ్లు లీజు విక్రయ పత్రాలు వేర్వేరుగా రాయించుకొని భూములను తమ పరిధిలోకి తీసుకుంటున్నారు. గత కొంతకాలం నుండి భూములకు రెక్కలొచ్చిన విషయం ప్రజలందరికీ తెలిసిన విషయమే ప్రభుత్వం భూమి ఖాళీగా కనిపించిందా ఇక అంతే సంగతులు పక్క రికార్డులు మరోపక్క పేదల భూములు కబ్జా కోరల్లో ముంచేస్తున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు రాజకీయ నాయకులు వాటి చుట్టూ ఫెన్సింగ్ కడీలు సిమెంట్ పలక లేసి ఇనుప గేట్లు పెడుతున్నారు ఇతర నిర్మాణాలు చేపట్టడం అలాగే ఫామ్ హౌస్ లు మామిడి తోటలు పెంచడం పశువుల డైరీ షెడ్ ఫామ్ అరటి అరటి తోటలు నిర్మాణాలు వంటివి చేస్తున్నారు. పట్టా భూముల కంటే మూడు పువ్వులు ఆరు కాయలుగా జోరుగా సాగుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. అసైన్మెంట్ ప్రభుత్వం భూములు కబ్జా చేసిన వారిపై చట్టరీత చర్యలు చేపట్టి కబ్జాకు గురైన ప్రభుత్వం భూమిని కాపాడాలని కాసాల గ్రామ ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# కాటారం గారెపల్లిలో లారీ కింద పడి వ్యక్తి మృతి



**వాస్తవం : కాటారం**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. కాటారం మండలం జాదరావుపేట గ్రామపంచాయతీ పరిధిలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన ఆత్మకూరి చిన్న రాజయ్య (45) లారీ కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నట్లు సమాచారం. ఘటన సమాచారం అందుకున్న కాటారం ఎస్సై ఆకుల శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకుని స్థానికుల నుంచి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహాదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఉప్పల్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ సభ్యులకు సన్మానం



**వాస్తవం : ఉప్పల్ :** ఉప్పల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతనంగా ఏర్పడిన సందర్భంగా,ఉప్పల్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రవి కుమార్ ఆధ్వ ర్యంలో,రామంతాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడబోయిన గిరిబాబు కార్యాలయంలో ఆదివారం ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన వడ్డేపల్లి కిషోర్ వారి కార్యవర్గ సభ్యులకు ఘనంగా సన్మానించారు.అనంతరం గడ్డం రవి కుమార్ మాట్లాడుతూ,ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్థంభంగా వ్యవహరిస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తోందని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రామంతపూర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఇంచార్జి తవిడబోయిన గిరిబాబు, విశ్వబ్రాహ్మణ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు పబ్బోజు బిక్షపతి,చారి, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ కార్య వర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఓటరు చైతన్య కరపత్రం ఆవిష్కరణ

**వాస్తవం : సిరిసిల్ల**

సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి ఆధ్వర్యంలో సిరిసిల్ల పోలీస్ స్టేషన్ ఛాంబర్ లో ఆదివారం టౌన్ సి ఐ కె కృష్ణ కంపత్ర ఆవిష్కరించారు .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐ కె కృష్ణ మాట్లాడుతూ.... ఓటర్లు ఓటును ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వచ్ఛందంగా ఓటును వేయాలని అన్నారు. ఓటర్లను చైతన్యం పరిచేందుకు కరపత్రం ముద్రించడం జరిగింది . మంచి వ్యక్తులను ఎన్నుకుంటే మంచిపాలన అందిస్తారు. ఓటు విలువ తెలుసుకో మంచివాన్ని ఎన్నుకో బుల్లెట్ కంటే పవర్ ఫుల్ మీ ఓటు దీనిని మీరు గ్రహించండి మీ ఓటును దేనికి ముడి పెట్టవద్దు ఎలాంటి ప్రలోభాలకు లొంగవద్దని, ఓటుకు న్యాయం చేయాలి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు వేయాలి ముఖ్యంగా యువత ఓట్లు వేయడం లేదని, యువత నిర్లక్ష్యం వలన ఓట్ల శాతం తగ్గి ఎన్నికల ఫలితాలు తారుమారుఅవుతున్నాయని, అందుకని అందరు వంద శాతం ఓట్లు వేయాలి గెలిచిన కౌన్సిలర్ తను చేసిన వాగ్దానాలను నిలబెట్టకపోతే అతనిని తొలగించే అధికారం మీ ఓటర్లకు



ఉన్నదని, ఓటునువినియోగించుకోవాని సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు బియ్యం కార్ శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో సభ్యులు బియ్యం కార్ శ్రీనివాస్, చీకోటి అనిల్ కుమార్, చిప్ప దేవదాస్, తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం పరిరక్షణ

# జిల్లా కమిటీ నియామకం



**వాస్తవం : సిరిసిల్ల:** సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ఆదేశానుసారం జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులుగా బియ్యంకార్ శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షులుగా పొన్నం శ్రీనివాస్ లను నియమించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....దేశంలో భారత రాజ్యాంగం లోని సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం ప్రతి పౌరునికి సమాచారం కోరే హక్కు ఉంటుందని ఎంతటి ఉద్యోగి అయినా,ప్రజా ప్రతినిధి అయిన అవినీతికి పాల్పడితే సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ సైనికులు తగిన సమాచారాన్ని సేకరించి అవినీతిని వెలికి తీస్తామని అన్నారు.

## జ్యోతిరావు పూలే విగ్రహంపై

# దాడి చేసిన వారిని శిక్షించాలి

**భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్**



**వాస్తవం : కోనరావుపేట**

కోనరావుపేట మండల సుద్దాల గ్రామంలో మహనీయుడు జ్యోతిరావు పూలే విగ్రహంపై ఆర్ఎస్ఎస్ దాడిని నిరసిస్తూ ఆదివారం నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... రామచంద్రాపూరం మండలంలో తెల్లాపూర్ గ్రలో పూలే విగ్రహాన్ని తొలగించి శివాజీ విగ్రహం ఏర్పాటు చేయాలని ఆర్ఎస్ఎస్ మతోన్మాదులు పోలీసుల సమక్షంలోనే జ్యోతిరావు పూలే విగ్రహం దాడి చేయడం సిగ్గుచేటని, ఈ దాడి మహనీయుని విగ్రహంపై కాదు దేశంలోని ఎస్సి, ఎస్టీ, బీసీ సమాజం పైనే దాడి జరిగిందిగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్మీ నాయకులు రాజు, శీను, అజయ్, కిరణ్, సన్నీ, రోషన్, ప్రసన్న కుమార్, అనీల్ పాల్గొన్నారు.

# బాలపెల్లిలో మహాశివరాత్రి జాతర మహోత్సవం

**ఫిబ్రవరి 14 నుంచి 17 వరకు**
**వైభవంగా నిర్వహణ**

**వాస్తవం,జగిత్యాల, ఫిబ్రవరి 08**



జగిత్యాల జిల్లా జగిత్యాల మండలం లోని బాలపెల్లి గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర దేవస్థానంలో మహాశివరాత్రి జాతర మహోత్సవాలు ఫిబ్రవరి 14 నుంచి 17, 2026 వరకు భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ వెల్లడించింది.ఫిబ్రవరి 14 శనివారం ఉదయం 11:40 నిమిషాలకు పూర్వాషాఢ నక్షత్ర యుక్త మేష లగ్న సుముహూర్తంలో పార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం ఘనంగా జరుగనుంది. అదే రోజు ఉదయం 8 గంటల నుంచి దీప ప్రజ్వలన, గణపతి పూజ, కలశ స్థాపన, మహారుద్ర అభిషేకం, హోమ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఉదయం 10 గంటలకు ఊరేగింపు, సాయంత్రం 6 గంటలకు పల్లకీ సేవ, రాత్రి 8 గంటలకు భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆరాధన జరుగుతాయి.ఫిబ్రవరి 15 ఆదివారం ఉదయం 4 గంటలకు అగ్నిగుండా ప్రవేశం అనంతరం గెలుపు కార్యక్రమం, ఉదయం 7 నుంచి రాత్రి 11 గంటల వరకు సామూహిక అభిషేకాలు నిర్వహిస్తారు. అర్ధరాత్రి 12 గంటలకు మహారుద్ర అభిషేకం, నిశీ పూజ, తీర్థ ప్రసాద వితరణ ఉంటుంది. ఫిబ్రవరి 16 సోమవారం ఉదయం 9 గంటలకు అన్నపూజ, ఫిబ్రవరి 17 మంగళవారం ఉదయం 6 గంటలకు నిత్య పూజ, ఉదయం 9:40 నిమిషాలకు రాజరాజేశ్వర స్వామి వారి రథోత్సవం నిర్వహించి తీర్థ ప్రసాద వితరణ చేయనున్నారు.ఈ మహోత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృప పొందాలని ఆలయ కమిటీ కోరింది.

## మలేసియాలో
# త్వరలో యూపీఐ సేవలు

**భారతీయులకు మేలు.. వెల్లడించిన మోదీ**



ఇండియాలో దూసుకుపోతున్న యూపీఐ సేవలు త్వరలో మలేసియాలో కూడా అందుబాటులోకి రానున్నాయి. ఈ విషయాన్ని భారత ప్రధాని నరేంద్ర మోదీ.. మలేసియా వేదికగా వెల్లడించారు. ప్రస్తుతం మలేసియాలో మోదీ పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఆదివారం జరిగిన ఒక కార్యక్రమంలో మోదీ మాట్లాడారు. మలేసియాలో కూడా త్వరలోనే యూపీఐ సేవల్ని అందుబాటులోకి తెస్తామని ప్రకటించారు.అయితే, ఎప్పటినుంచి అందుబాటులోకి వచ్చేది వెల్లడించలేదు. ఈ సేవలు అక్కడ ఉంటున్న భారతీయులకు మేలు కలిగిస్తాయని మోదీ అన్నారు. మలేసియాలో రాబోయే యూపీఐ సేవలు వీపీఏ (వర్చువల్ పేమెంట్ అడ్రస్), లేదా క్యూఆర్ కోడ్, లేదా మొబైల్ నెంబర్ ద్వారా అందుబాటులోకి వస్తాయి. బ్యాంక్ అకౌంట్లతో పని లేకుండా ఈ సేవల్ని వినియోగించుకోవచ్చు. టూ ఫ్యాక్టర్ అథెంటికేషన్ ద్వారా ఈ సేవలకు భద్రత ఉంటుంది. మరోవైపు దేశంలో యూపీఐ సేవలు దూసుకెళ్తున్నాయి. గత ఏడాది 640 మిలియన్ల ట్రాన్సాక్షన్స్ జరిగినట్లు గణాంకాలు వెల్లడించాయి. ఇక.. మోదీ రెండు రోజుల మలేసియా పర్యటనలో భాగంగా ఆ దేశంతో కీలక ఒప్పందాలు చేసుకున్నారు. రక్షణ, వ్యాపారం, సహకారం,సెమీకండక్టర్ల సరఫరా వంటి అంశాల్లో ఇరు దేశాల మధ్య కీలక ఒప్పందాలు కుదిరాయి. మరోవైపు వివాదాస్పద మత గురువు జాకీర్ నాయక్‌ను ఇండియాకు అప్పగించే అంశంపై కూడా ఒత్తిడి తెచ్చే అవకాశం ఉంది.ఇండియాకు చెందిన జాకీర్ నాయక్..కొన్నేళ్లుగా మలేసియాలో ఉంటున్నాడు.

# ఎప్‌స్టీన్‌ను ఆయన ఎప్పుడూ కలవలేదు..

**దలైలామా కార్యాలయం ఖండన**


**న్యూఢిల్లీ:** లైంగిక వేధింపుల నిందితుడు జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామాకు సంబంధాలు ఉన్నాయంటూ మీడియాలో వస్తున్న వార్తలు, సోషల్ మీడియా పోస్టులను ఆయన కార్యాలయం తీవ్రంగా ఖండించింది. ఎప్‌స్టీన్‌ను దలైలామా ఎప్పుడూ కలవలేదని, ఆయన తరఫున మరెవరూ కూడా ఎప్‌స్టీన్‌తో సమావేశమయ్యేందుకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని తెలిపింది. 'ఎప్‌స్టీన్ ఫైల్స్'లోని వివరాలు బహిర్గతం కావడం అమెరికాలో సంచలనమవుతోంది. పిల్లల లైంగిక వేధింపుల నిందితుడు, సీరియల్ రేపిస్ట్ ఎప్‌స్టీన్‌తో సంబంధాలున్నాయంటూ వివిధ దేశాల్లోని పలువురు సెలబ్రిటీలు, రాజకీయ నేతలు, ఉన్నత స్థాయి వ్యక్తుల పేర్లు బహిర్గతమవుతున్నాయి. ఈ క్రమంలో దలైలామా పేరు కూడా ప్రస్తావనకు రావడంతో ఆయన కార్యాలయం వెంటనే ఖండించింది. ఎప్‌స్టీన్‌ను దలైలామా కలవడం కానీ, మరొకరిని కలుసుకునేందుకు అనుమతించడం కానీ ఎప్పుడూ జరగలేదని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపింది.



## రేవంత్ పాలనలో..
# బస్సు తప్ప అన్నీ తుస్సే

### ఆడవాళ్లకు ఫ్రీ బస్సు..భర్తలకు డబుల్ రేట్ల బాదుడు

సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీల పేరుతో జనాన్ని మోసం చేసిన కాంగ్రెస్ నేతలకు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని హెచ్చరించారు.



**తులం బంగారం**
**ఇస్తానన్నారు.. ఇచ్చారా?**
**పాలనను గాలికొదిలేశారు..**
**కేసీఆర్ చేతిలోనే తెలంగాణ పదిలం..**
**మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే**
**తన్నీరు హరీశ్‌రావు ఆగ్రహం**

**సంగారెడ్డి , ఫిబ్రవరి 8 :** సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీల పేరుతో జనాన్ని మోసం చేసిన కాంగ్రెస్ నేతలకు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో బస్సు తప్ప మిగతాదంతా తుస్సు అని ఎద్దేవా చేశారు. ఆడవాళ్లకు ఫ్రీ బస్సు అని చెప్పి, వాళ్ల భర్తలకు మాత్రం డబల్ టికెట్ రేట్లు పెట్టి బాదుతున్నారని ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం సంగారెడ్డి జిల్లాలోని ఇంద్రేశం మున్సిపాలిటీలో గల బచ్చుగూడెంలో హరీశ్‌రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

**పాలనను గాలికొదిలేశారు..**

కేసీఆర్ కిట్ బంద్, బతుకమ్మ చీరలు బంద్, గొర్రెల పంపిణీ బంద్, చేప పిల్లలు బంద్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బంద్.. అన్నీ బంద్ పెట్టి పాలనను గాలికొదిలేశారని హరీశ్‌రావు విమర్శించారు. కేసీఆర్ రూ. 2000 పెన్షన్ ఇస్తే.. రేవంత్‌రెడ్డి రూ.4000 ఇస్తానని చెప్పి మోసం చేశారన్నారు. అక్కాచెల్లెళ్లకు నెలకు రూ. 2500 ఇస్తా అన్నారని.. ఇప్పుడు ఇచ్చారా..?, తులం బంగారం ఇస్తానన్నారు.. ఇచ్చారా? అని ప్రశ్నించారు. 2 లక్షల ఉద్యోగాలని నిరుద్యోగులను నట్టేట ముంచారని మండిపడ్డారు. కాంగ్రెస్ చెప్పేవి ఉత్త మాటలు.. చేసేవి మోసాలేనని సెటైర్లు గుప్పించారు.

**కేసీఆర్ చేతిలోనే తెలంగాణ పదిలం..**

పుట్టిన బిడ్డ తల్లి చేతిలో ఉంటే ఎంత పదిలంగా ఉంటుందో.. తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ చేతిలో ఉంటే అంతే పదిలంగా ఉంటుందని హరీశ్‌రావు అన్నారు. మన తెలంగాణ కేసీఆర్ చేతుల్లోనే సురక్షితమని చెప్పుకొచ్చారు. ఇంకో రెండేళ్లలో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని జనాలే చెబుతున్నారని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలిచే కౌన్సిలర్లు ఐదేళ్లు ఉంటారని.. రెండేళ్ల తర్వాత వాళ్లు ఉండేది బీఆర్ఎస్ ప్రభుత్వంలోనేనని అన్నారు. ఇంద్రేశం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మిగిలిన అభివృద్ధి పనులు, సమస్యల పరిష్కారం బాధ్యత తాను తీసుకుంటానని మాటిచ్చారు. మనల్ని మోసం చేసిన రేవంత్‌రెడ్డికి ఓటుతో బుద్ధి చెప్పి.. కేసీఆర్‌కి విజయాన్ని కానుకగా ఇవ్వాలని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో బస్సు తప్ప మిగతాదంతా తుస్సు అని ఎద్దేవా చేశారు. ఆడవాళ్లకు ఫ్రీ బస్సు అని చెప్పి, వాళ్ల భర్తలకు మాత్రం డబల్ టికెట్ రేట్లు పెట్టి బాదుతున్నా రని ధ్వజమెత్తారు.

# ప్రపంచకప్ తొలి మ్యాచ్‌లో అఫ్గాన్‌పై నెగ్గిన కివీస్

టీ20 ప్రపంచకప్‌ను న్యూజిలాండ్ జట్టు విజయంతో ప్రారంభించింది. ఇవాళ అఫ్గాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో నెగ్గింది. 183 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ 17.5 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. న్యూజిలాండ్ బ్యాటర్లలో టిమ్ సీఫెర్ట్ (65) అర్ధశతకం చేయగా.. గ్లెన్ ఫిలిప్స్ (42), మార్క్ చాప్‌మన్ (28), డారిల్ మిచెల్ (25 నాటౌట్) రాణించారు. అఫ్గానిస్థాన్ బౌలర్లలో ముజీబ్ రెహమాన్ 2, ఒమర్జాయ్, రషీద్ ఖాన్, మహమ్మద్ నబీ ఒక్కో వికెట్ తీశారు. అంతకుముందు టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన అఫ్గానిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. గుల్బాదిన్ నబీ (63) అర్ధశతకం బాదాడు. సెదిఖుల్లా అటల్ (29), రెహమా నుల్లా గుర్బాజ్ (27), దార్విష్ రసూలీ (20) తమ వంతు ప్రయత్నం చేశారు. మూడో వికెట్‌కు అటల్, గుల్బాదీన్ కలిసి 79 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. చివర్లో ఒమర్జాయ్ (14) రనౌటయ్యాడు. న్యూజి లాండ్ బౌలర్లలో ఫెర్గూ సన్ 2 వికెట్లు తీయగా.. హెన్రీ, డఫి, రచిన్ రవీంద్ర తలో వికెట్ దక్కించుకున్నారు.




# క్రికెట్ వైభవం

**కొన్ని పేర్లు వినగానే వయసు గుర్తుకు రాదు.కొన్ని ఇన్నింగ్స్‌లు చూసినప్పుడు రికార్డులు గుర్తుకు రావు.కానీ ఒక కుర్రా డు బ్యాట్ పట్టుకుంటే మాత్రం - భవి ష్యత్ కనిపిస్తుంది.ఇప్పుడంతా అదే పేరు ...స్టేడియంలలో, సోషల్ మీడియాలో, సెలక్టర్ల చర్చల్లో -వైభవ్ సూర్యవంశీ.**

## •14 ఏళ్లకే ప్రపంచ క్రికెట్‌లో రికార్డుల పర్వం
## •ఔరా అన్పిస్తున్న బిహార్ బుడ్డోడి ప్రతిభ
## •వేదిక ఏదైనా చెలరేగుతున్న వైభవ్ సూర్యవంశీ

కొన్ని పేర్లు వినగానే వయసు గుర్తుకు రాదు.కొన్ని ఇన్నింగ్స్‌లు చూసినప్పుడు రికార్డులు గుర్తుకు రావు.కానీ ఒక కుర్రాడు బ్యాట్ పట్టుకుంటే మాత్రం - భవిష్యత్ కనిపిస్తుంది.ఇప్పుడంతా అదే పేరు ...స్టేడియంలలో, సోషల్ మీడియాలో, సెలక్టర్ల చర్చల్లో -వైభవ్ సూర్యవంశీ. 14 ఏళ్ల వయసులోనే "ప్రతిభ" అనే మాటకు కొత్త అర్థం చెప్పుతున్న ఈ బిహార్ కుర్రాడు, క్రికెట్ ప్రపంచానికి ఒక్క సందేశమే ఇస్తున్నాడు ."వయసు అడ్డుకాదు... సత్తా ఉంటే సరిపోతుంది. ప్రస్తుత భారత క్రికెట్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లాంటి దిగ్గజాల పేర్ల మధ్య కూడా ఇప్పుడు ఎక్కువగా వినిపిస్తున్న పేరు – వైభవ్ సూర్యవంశీ.బిహార్ నుంచి వచ్చిన ఈ చిన్నోడు, అరంగేట్రం నుంచే సంచలన ఇన్నింగ్స్‌లతో క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తున్నాడు. తాజాగా ముగిసిన అండర్-19 వరల్డ్ కప్ ఈ విషయాన్ని మరోసారి నిరూపించింది. ముఖ్యంగా ఫైనల్‌లో ఇంగ్లాండ్‌పై ఆడిన 175 పరుగుల ఇన్నింగ్స్... అది కేవలం స్కోరు కాదు, వైభవ్ క్లాస్‌కు ఇచ్చిన స్టేట్‌మెంట్.ఆ ఇన్నింగ్స్‌తో ప్రపంచ క్రికెట్ మరోసారి అతడి వైపు తిరిగి చూసింది.

### చిన్న వయసులోనే అరుదైన ఘనత

ఏ క్రికెటర్‌కైనా ఐసీసీ టోర్నీలో ఆడటం ఒక కల.ట్రోఫీని గెలవటం మరో కల.ఆ ట్రోఫీ విజయంలో కీలక పాత్ర పోషించడం మాత్రం కొద్దిమందికే సాధ్యం. వైభవ్ ఈ మూడింటినీ 14 ఏళ్లకే సాధించాడు.

అండర్-19 వరల్డ్ కప్‌లో 7 మ్యాచ్‌లు – 439 పరుగులు -- 62.71 సగటు దానికి తోడు 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' అవార్డు.జట్టులో ఒకడిగా కాదు ...జట్టు విజయానికి కేంద్ర బిందు వుగా నిలిచాడు.ప్రతి టోర్నీలో సెంచరీ – ఇది అదృష్టం కాదు 2025 ఐపీఎల్‌తో వైభవ్ పేరు దేశమంతా మార్మోగింది. గుజరాత్‌పై 35 బంతుల్లో సెంచరీ... అదీ ప్రపంచంలోనే అత్యంత పోటీగా ఉండే లీగ్‌లో!అది గాలివాటం కాదని నిరూపించడానికి అతడికి ఎక్కువ సమయం పట్టలేదు.ఆ తర్వాత ఆడిన ప్రతీ ప్రధాన టోర్నీలో సెంచరీల మోత మోగించాడు.

**సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ**
**అండర్-19 ఆసియా కప్**
**విజయ్ హజారే ట్రోఫీ**
**అండర్-19 వరల్డ్ కప్ ఫైనల్**
**వేదిక ఏదైనా... ప్రత్యర్థి ఎవడైనా... వైభవ్ బ్యాట్ మాత్రం ఒకేలా మాట్లాడింది.**

### దిగ్గజాల ప్రశంసలు

వైభవ్ ఇన్నింగ్స్‌లపై రోహిత్, కోహ్లీ తరం క్రికెటర్లు మాత్రమే కాదు... విదేశీ దిగ్గజాలూ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.కొంతమంది అతడిలో సచిన్ తెందూల్కర్ తొలి రోజుల ప్రతిబింబం చూస్తున్నారు.ఒత్తిడిలోనూ ప్రశాంతత, పెద్ద మ్యాచ్‌ల్లోనూ ఆకలి – ఇవన్నీ వైభవ్‌ను ప్రత్యేకంగా నిలబెడుతున్నాయి.ఇదే కారణంగా అతడిని త్వరగా టీమిండియాలోకి తీసుకోవాలి అన్న డిమాండ్ అభిమానుల్లో జోరుగా వినిపిస్తోంది

### నిబంధనలు ఏమంటున్నాయి?

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ నిబంధనల ప్రకారం,ఇంటర్నేషనల్ క్రికెట్‌లో అరంగేట్రం చేయాలంటే ఆటగాడికి కనీసం 15 ఏళ్లు నిండి ఉండాలి.వైభవ్‌కు 2026 మార్చి 27 నాటికి ఆ అర్హత వస్తుంది.అంటే ఈ ఏడాది మార్చి తర్వాత అతడి పేరు టీమిండియా సెలక్టర్ల పరిశీలనలోకి రావడం ఖాయమే.ఫామ్ ఇదే కొనసాగితే...వైభవ్‌ను ఆపేది నిబం ధనలు తప్ప ఇంకేమీ కనిపించడం లేదు.

### సచిన్ రికార్డు బ్రేక్ అవుతుందా?


ఇప్పటికే యూత్ వన్డేల్లో శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, ఏబీ డివిలియర్స్ లాంటి స్టార్‌ల రికార్డులను వెనక్కి నెట్టి ముందుకు దూసుకెళ్లాడు వైభవ్.ఇప్పుడు అందరి చూపు ఒక్క దానిపైనే -సచిన్ తెందూల్కర్ 16 ఏళ్ల డెబ్యూ రికార్డు.ఒకవేళ 2026లోనే వైభవ్ సీనియర్ జట్టులోకి అడుగుపెడితే,15 ఏళ్లకే అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగు పెట్టిన ఆటగాడిగా చరిత్ర సృష్టించవచ్చు.అలా అయితే ...క్రికెట్ చరిత్రలో మరోసారి ఒక బిహార్ కుర్రాడు పేజీ తిప్పినట్టే.వైభవ్ సూర్యవంశీ ఇంకా ప్రయాణం మొదట్లోనే ఉన్నాడు.కానీ ఈ వయసులోనే అతడు చూపిస్తున్న నిలకడ, ఆత్మవిశ్వాసం చూస్తే ఒక విషయం మాత్రం స్పష్టంగా తెలుస్తోంది.ఈ విధ్వంసం ఇలాగే క్రికెట్ మరో అద్భుత కథకు సిద్ధమవుతున్నట్టే.

**14 ఏళ్ల వయసులోనే "ప్రతిభ" అనే మాటకు కొత్త అర్థం చెప్పుతున్న ఈ బిహార్ కుర్రాడు, క్రికెట్ ప్రపంచానికి ఒక్క సందేశమే ఇస్తున్నాడు . "వయసు అడ్డుకాదు... సత్తా ఉంటే సరిపోతుంది. ప్రస్తుత భారత క్రికెట్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లాంటి దిగ్గజాల పేర్ల మధ్య కూడాఇప్పుడు ఎక్కువగా వినిపిస్తున్న పేరు వైభవ్ సూర్యవంశీ.**



# అక్షర దోషాలతో అనర్థాలే

## వార్తలో ఏ పదం ఎక్కడ వాడాలి?



కే.ఆర్ 'శైలి' పాత్రికేయ పాఠశాల
పాఠం : 09.02.2026

అక్షర దోషాలు లేకుండా వాక్య నిర్మాణం క్రమపద్ధతిలో ఉన్న వార్తలనే పరిపూర్ణ వార్తలుగా పరిగణిస్తారు. పత్రికల్లో చాలా తప్పులు దొర్లుతుంటాయి. ఇందులో తెలిసి చేసేవి కొన్నయితే తెలియక చేసేవి చాలా ఉంటాయి. ఏ పదాన్ని ఎప్పుడు వాడాలో చాలామంది విలేకర్లకు అవగాహన ఉండటం లేదు.
అన్నారు..తెలిపారు..విమర్శించారు..ఆరోపించారు..చెప్పుకొచ్చారు..ఇలా చాలా పదాలను ఎప్పుడు వాడాలో తెలియడం లేదు.
మాజీ కేంద్ర మంత్రి, మాజీ రాష్ట్ర మంత్రి అని రాస్తున్నారు.కేంద్రం, రాష్ట్రాలు మాజీ కావు.మంత్రులే మాజీలవుతారు. అలాంటప్పుడు కేంద్ర మాజీ మంత్రి, రాష్ట్ర మాజీ మంత్రి అని రాయాలి. అదేవిధంగా రాష్ట్ర బీఆర్ఎస్ కమిటీ అని రాసే బదులు బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ అని రాయాలి.
ఒక వ్యక్తి సభలో మాట్లాడుతున్నాడు..మామూలు విషయాలను మాట్లాడితే 'అన్నారు' అని రాయాలి. పదే పదే అన్నారు అనే బదులు అప్పుడప్పుడు 'పేర్కొన్నారు' అని రాయాలి. ఏదైనా కొత్త విషయం చెబితే 'తెలిపారు' అని రాయాలి. లేదా 'వెల్లడించారు' అని రాయాలి. ఏదైనా విషయాన్ని ప్రకటిస్తే 'ప్రకటించారు' అని రాయాలి. ఏదైనా సందేహాల మీద నివృత్తి చేసి మాట్లాడితే 'స్పష్టం చేశారు' అని రాయాలి. కొన్ని విషయాలను ఏకబికిన చెబితే 'ఏకరువు' పెట్టారు అని రాయాలి. ఒక విషయంపై తన అభిప్రాయాన్ని వెల్లడిస్తే 'అభిప్రాయపడ్డారు' అని రాయాలి.లోతుగా విశ్లేషిస్తే 'విశ్లేషించారు' అని రాయాలి. ఎదుటి వ్యక్తిపై విమర్శలు చేస్తే 'విమర్శించారు' అని రాయాలి. ప్రతిపక్షాలపై వెటకారంగా మాట్లాడితే 'ఎద్దేవా' చేశారు అని రాయాలి. మంచి సూచనలు, మాటలు చెబితే 'హితవు' పలికారు అని రాయాలి. ప్రతిపక్షాలను లేదా ప్రభుత్వాన్ని 'హెచ్చరించారు', 'అంగీకరించారు', 'హామీ ఇచ్చారు', 'విజ్ఞప్తి చేశారు' ఇలా సందర్భం పట్టి పదాలను వాడాలి.

### రెండు రెండు పదాలు అనవసరం

కొంత మంది 'అని అన్నారు' అని రాస్తుంటారు.అన్నారు అంటే సరిపోతుంది.గాజు గ్లాసు అంటారు. గాజు అన్నా గ్లాసు అన్నా ఒకటే..గ్లాస్ అంటే సరిపోతుంది. మైనర్ బాలిక, మైనర్ బాలుడు అంటారు..బాలుడు, బాలిక అంటే మైనర్లే..బాలుడో లేక బాలిక అంటే సరిపోతుంది. ఇక బీఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ అంటుంటారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అంటేనే పార్టీలు..ప్రత్యేకంగా కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ అని చెప్పక్కర్లేదు.బీఆర్ఎస్, కాంగ్రెస్ అంటే సరిపోతుంది. అదేవిధంగా యొక్క, మరియు,శ్రీ,శ్రీయుత,గౌరవనీయులు, శ్రీమతి ఇలాంటి పదాలు పాత్రికేయంలో వాడరు.ప్రధాని అయినా సామాన్యుడైనా జర్నలిజంలో అందరూ ఒక్కటే అందుకే రాష్ట్రపతి అయినా ప్రధానమంత్రి అయినా ముందు శ్రీయుత, గౌరవనీయులు అనే పదాలు వాడకూడదు. ప్రధాని నరేంద్ర మోడీ లేదా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనే రాయాలి. అదేవిధంగా పేర్లకు పేర్లకు మధ్య మరియు అని రాస్తున్నారు. ఉదాహరణకు ఈ కార్యక్రమంలో రంగారావు మరియు వెంకటరావు పాల్గొన్నారు అని రాస్తారు. మరియు వాడటం అనవసరం. రంగారావు, వెంకటరావు పాల్గొన్నారు అని కామా పెట్టి రాస్తే సరిపోతుంది.పేర్లకు పేర్లకు మధ్య మరియు బదులు కామా వాడాలి.

### 'ర' ఒత్తులతో పదాలు వాడటం మానేయాలి

క్రింద అని రాయరాదు కింద అని రాయాలి
క్రుంగు అని రాయరాదు కుంగు అని రాయాలి
క్రొత్త అని రాయరాదు కొత్త అని రాయాలి
గ్రుడ్డు అని రాయరాదు గుడ్డు అని రాయాలి
పారద్రోలు అని రాయరాదు పారదోలు అని రాయాలి
ప్రాకులాట అని రాయరాదు పాకులాట అని రాయాలి
బ్రతుకు అని రాయరాదు బతుకు అని రాయాలి
మారుమ్రోగు అని రాయరాదు మార్మోగు అని రాయాలి

అదేవిధంగా చాలా మంది విలేకర్లు పదం చివరన 'ము' అని రాస్తున్నారు.అలా కాకుండా 'ం' తో ముగించాలి..ఉదాహరణకు..
వాస్తవము అని రాయరాదు వాస్తవం అంటే సరిపోతుంది
ప్రధానము అని రాస్తుంటారు ప్రధానం అని రాయాలి
సమయము అని రాస్తుంటారు కానీ సమయం అని రాయాలి
పాఠ్యాంశము అని రాస్తుంటారు కానీ పాఠ్యాంశం అని రాయాలి
ప్రధానము అని రాస్తుంటారు కానీ ప్రధానం అని రాయాలి..అయితే మేము అనే విషయంలో మాత్రం మినహాయింపు ఉన్నది. మేం అని రాయరాదు..మేము అని రాయాలి.
అదేవిధంగా చాలామంది విలేకర్లు జరిగింది అనే పదం వాడుతున్నారు..ఇది తప్పు..ఉదాహరణకు అర్హులందరికి పింఛన్లు ఇస్తామని ఎంఎల్ఎ చెప్పడం జరిగింది అని రాస్తున్నారు. జరిగింది అని రాయడం ఎందుకు? 'అర్హులందరి పింఛన్లు ఇస్తామని ఎంఎల్ఎ చెప్పారు' అంటే సరిపోతుంది.
అదేవిధంగా బడు అనే పదాన్ని చాలామంది ఉపయోగిస్తున్నారు. బడు అనే పదం పాత్రికేయంలో వాడరాదు. అదే విధంగా చే అనే పదం కూడా వాడరాదు. ఉదాహరణకు.. కలెక్టర్ చే వైజ్ఞానికి ప్రదర్శన ప్రారంభించబడింది అని రాస్తుంటారు. ఈ వాఖ్యంలో చే, బడు అనే రెండు పదాలు ఉపయోగించారు. అయితే ఆ వాఖ్యాన్ని ఇలా రాయాలి..'కలెక్టర్ వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించారు' అంటే సరిపోతుంది.అలాగే యొక్క, మరియు,పట్ల,కై లాంటి పదాలను పూర్తిగా విస్మరించాలి.

### తేడాలు గుర్తించాలి

పదాలు వాడే సందర్భంలో తేడాని గుర్తించాలి.ఉదాహరణకు ఉద్యోగి తమ విధుల నుంచి విరమణ పొందితే పదవీ విరమణ అని రాస్తున్నారు. ఇది తప్పు..ఉద్యోగి విధుల నుంచి విరమణ పొందితే 'ఉద్యోగ విరమణ' అని రాయాలి. అదే విధంగా ఏదైనా సంస్థల చైర్మెన్‌లు తమ పదవీ కాలం పూర్తి చేసుకుని విరమణ పొందితే 'పదవీ విరమణ' అని రాయాలి. ఉదాహరణకు గ్రంథాలయ సంస్థ చైర్మెన్ పదవీ విరమణ పొందారు అని రాయాలి. అదేవిధంగా బీఆర్ఎస్ ఎంఎల్ఎ, కాంగ్రెస్ ఎంపీ అని రాస్తున్నారు. ఎంఎల్ఎ, ఎంపీలు మాత్రమే ఉంటారు. కాంగ్రెస్ ఎంపీలు, బీఆర్ఎస్ ఎంఎల్ఎలు ఉండరు. వారు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నుంచి గెలుపొందినా ఎంఎల్ఎ, ఎంపీలుగానే పిలుస్తారు తప్ప కాంగ్రెస్ ఎంపీ, బీఆర్ఎస్ ఎంఎల్ఎ అనేది ఉండదు. అందుకే ఎంఎల్ఎ హరీశ్‌రావు అనో లేక ఎంఎల్ఎ రమేష్ రెడ్డి అని రాస్తే సరిపోతుంది. అయితే వారు ఏ పార్టీకి చెందినవారో పాఠకులకు తెలియాలనే ఉద్దేశ్యంతో కొన్నిసార్లు అలా రాస్తుంటారు.

**మానసాని కృష్ణారెడ్డి**
**సీనియర్ పాత్రికేయులు**
**9618616110**

నోట్: మరో అంశంతో ఇంకో వ్యాసంలో




# ఆలోచన.... కోతులను తరిమేసింది

## ఆదర్శంగా నిలిచిన సర్పంచ్ మధు

**వాస్తవం, మందమర్రి ఫిబ్రవరి 8:**

గ్రామంలో కోతుల బెడద నివారించేందుకు గ్రామ సర్పంచ్ పెంచాల మధు కు వచ్చిన ఎలుగుబంటి వేషధారణ ఆలోచన ఆదివారం గ్రామంలో కోతులను తరిమేసింది. మండలం లోని పొన్నారం గ్రామపంచాయతీ పరిధిలో కోతుల బెడద అధికంగా ఉండగా కోతుల బెడదను నివారించాలని పలుమార్లు గ్రామసులు అధికారులను కోరినప్పటికీ సమస్య పరిష్కారం కాక పోగా కోతుల సమస్య మరింత అధికం కావడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గ్రామంలో కోతులు గుంపులు గుంపులుగా విజృంభించి పంట పొలాలపై దాడులు చేసి పంటను ధ్వంసం చేయడమే కాకుండా ఇండ్ల లోకి వచ్చి ఇంట్లోని వస్తువులను నిత్యావసర సరుకులను చిందర వందర చేయడంతో విసిగి వేసారిన గ్రామస్తులు కోతుల బెడద నివారించాలని సర్పంచ్‌ను ఇటీవల జరిగిన ఎన్నికల సందర్భంగా కోరారు. గ్రామస్తుల కోరిక మేరకు ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం కోతుల బెడదను అరికట్టేందుకు గ్రామస్తుల ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ సమస్య పరిష్కారం కాక పోవడంతో కోతులను అరికట్టేందుకు వివిధ ఉపాయాలను ఆలోచించారు. ఆలోచనల పరంపర నుండే వచ్చింది ఎలుగుబంటి వేషధారణ. అనుకున్నదే తడవుగా తన సొంత ఖర్చులు 2 వేల రూపాయలు వెచ్చించి ఎలుగు బంటి వేషధారణకు అవసరమైన దుస్తులు కొనుగోలు చేశారు. గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న మల్టీ పర్పస్ వర్కర్ వేల్పుల శ్రీనివాస్‌తో ఎలుగుబంటి వేషధారణ చేపట్టి గ్రామంలో సంచరించి కోతులను తరిమేశారు. ఒక్క సారిగా గ్రామంలో ఎలుగుబంటి సంచారం జరగడంతో గ్రామంలోని కోతుల గుంపు గ్రామం విడిచి పోయాయి. ఇదిలా ఉండగా గ్రామంలో కోతుల బెడద నివారించేందుకు సర్పంచ్ ముందుకు వచ్చి చర్యలు చేపట్టడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



# బీఆర్ఎస్ అంటేనే బ్లాక్మెయిల్

## ఫోన్‌ట్యాపింగ్‌తో వందలకోట్ల దోపిడీ



**భూపాలపల్లి జిల్లాను రద్దు చేస్తారని తప్పుడు విష ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రంలో ఏ జిల్లాను తొలగించడం కాని, కొత్త జిల్లాను ఏర్పాటు చేయడం కాని ప్రభుత్వ పరిశీలనలో లేవు. జిల్లా పునర్విభజన పైన అందరి అభిప్రాయాలు తీసుకుని, అసెంబ్లీలో చర్చ చేసి న తర్వాత దీని పైన ఆలోచన చేస్తాం. కుట్రలు, కుతంత్రాలతో విష ప్రచారాలు చేస్తున్నవారిని గమనించాలి.. అని అన్నారు. భూపాలపల్లి జిల్లా ఎక్కడికి పోదు.. తాత్కాలిక రాజకీయ ప్రయోజనం కోసం తప్పుడు ప్రచారం చేస్తున్నారు.సింగరేణి కార్మికులకు సంబంధించిన మెడికల్ అన్ ఫిట్ బోర్డును రద్దు చేస్తాం. సింగరేణి వారసత్వ ఉద్యోగాలపైన కొందరు విష ప్రచారం చేస్తున్నారు. మెడికల్ బోర్డు పైన విష ప్రచారం చేసే వారిని మోకాలిపైన కూర్చొబెట్టాలి.**

**రాష్ట్రంలో ఏ జిల్లాను తొలగించం**

**భూపాలపల్లి జిల్లాను రద్దు చేస్తారని తప్పుడు విష ప్రచారం**

**కొత్త జిల్లాల ఏర్పాటు ప్రభుత్వ పరిశీలనలో లేదు**

**జిల్లాల పునర్విభజన పైన ఆలోచన చేస్తాం**

**సింగరేణి కార్మికుల మెడికల్ అన్ ఫిట్ బోర్డును రద్దు చేస్తాం**

**విష ప్రచారం చేసే వారిని మోకాలిపైన కూర్చొబెట్టాలి**

**217 డిస్మిస్ కార్మికుల సమస్యను పరిష్కరిస్తాం**

**బీఆర్ఎస్ ఎకౌంట్‌లో 1500 కోట్లు ఎవడబ్బ సొమ్ము**

**వ్యాపారులను బెదిరించి భూములను రాయించుకున్నారు**

**కేసీఆర్,కేటీఆర్ జైలుకు పోకుండా కాపాడుతున్నది కిషన్ రెడ్డే**

**కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కేసీఆర్ దత్తపుత్రుడు**

**కేసీఆర్,కేటీఆర్‌లను జైలుకు పంపేవరకు కిషన్‌రావు అనే పిలుస్తం**

**భూపాలపల్లిలో సీఎం రేవంత్ రెడ్డి ధ్వజం**

కిషన్ రెడ్డి నల్లికుంట్ల మాటలు మాట్లాడుతున్నాడు. ఫెవికాల్ బంధం తో బీఆర్ఎస్ నాయకులు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులను కిషన్ రెడ్డి కంచె వేసి కాపాడుతున్నాడు.. అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్, కేటీఆర్, హరీస్ రావును అరెస్టు చేసే వరకు కల్వకుంట్ల కిషన్ రావు అనే పిలుస్తాం. కేసీఆర్‌కు దత్తపుత్రుడు కిషన్ రెడ్డి. ఫోన్ ట్యాపింగ్‌తో ప్రతిపక్ష నాయకులు, జర్నలిస్టులు, జడ్జిలు, సినీతారలను వదలలేదు.

**వాస్తవం : భూపాలపల్లి**

ఉమ్మడి వరంగల్ జిల్లాకు గొప్ప చరిత్ర ఉందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచంలోనే భారతదేశానికి గొప్ప పేరు తెచ్చిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ఈ ప్రాంతానికి చెందిన బిడ్డ అని అన్నారు. తొలి తెలంగాణ, మలి తెలంగాణ ఉద్యమంలో కాకతీయ, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు ముందుండి పోరాడారని తెలిపారు. ఈ మేరకు భూపాలపల్లి బహిరంగసభలో సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం కీలక వ్యాఖ్యలు చేశారు. "తెలంగాణ ఉద్యమంలో కర్త, క్రియాగా కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు వ్యవహరించారు. తెలంగాణ ను సాధించడంలో ముందుభాగంలో నిలబడ్డ ప్రొఫెసర్ జయశంకర్ ఈ ప్రాంతపు బిడ్డ. నల్ల బంగారాన్ని వెలికితీస్తున్న సింగరేణి కార్మికులు ఈ దేశానికే ఆదర్శంగా ఉన్నారు. తెలంగాణ ఉద్యమంలో వేలాది మంది సింగరేణి కార్మికులు పిడికిలి బిగించి పాల్గొన్నారు. ఎన్టీఆర్ మొదట భూపాలపల్లిని మండల కేంద్రంగా మార్చి బొగ్గు వెలికితీతకు పునాదిరాయి వేశారు" అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. భూపాలపల్లి జిల్లాను రద్దు చేస్తారని తప్పుడు విష ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రంలో ఏ జిల్లాను తొలగించడం కాని, కొత్త జిల్లాను ఏర్పాటు చేయడం కాని ప్రభుత్వ పరిశీలనలో లేవు. జిల్లా పునర్విభజన పైన అందరి అభిప్రాయాలు తీసుకుని, అసెంబ్లీలో చర్చ చేసి న తర్వాత దీని పైన ఆలోచన చేస్తాం. కుట్రలు, కుతంత్రాలతో విష ప్రచారాలు చేస్తున్న వారిని గమనించాలి.. అని అన్నారు. భూపాలపల్లి జిల్లా ఎక్కడికి పోదు.. తాత్కాలిక రాజకీయ ప్రయోజనం కోసం తప్పుడు ప్రచారం చేస్తున్నారు. సింగరేణి కార్మికులకు సంబంధించిన మెడికల్ అన్ ఫిట్ బోర్డును రద్దు చేస్తాం. సింగరేణి వారసత్వ ఉద్యోగాలపైన కొందరు విష ప్రచారం చేస్తున్నారు. మెడికల్ బోర్డు పైన విష ప్రచారం చేసే వారిని మోకాలిపైన కూర్చొబెట్టాలి. సింగరేణి కార్మికులకు న్యాయం చేయడానికి ప్రభు త్వం ప్రయత్నం చేస్తుంది. సింగరేణి కార్మికులు నిండు మనసుతో పనిచేసి కాంగ్రెస్ జెండాను మోయడం వల్లనే ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉంది. ఈ ప్రభుత్వం సింగరేణి కార్మికులది. వారికి నష్టం కల్గించే పనిచేయం. 217 డిస్మిస్ కార్మికుల సమస్యను తప్పకుండా పరిష్కరిస్తుంది. వైఎస్ హయాంలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించారు. డబల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని కేసీఆర్ మాటలు చెప్పాడు.. అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. వెయ్యి ఎకరాల్లో కేసీఆర్ ఎర్ర వల్లిలో , 100 ఎకరాల్లో జన్వాడ లో కేటీఆర్ , హరీష్ రావు, కవిత, సంతోష్ రావులకు ఫామ్ హౌస్ లు కట్టుకున్నారు. ఒక్క కేసీఆర్ క్లాస్ మెంట్ జాహంగీర్ కు మాత్రమే ఇప్పటి వరకు ఏమీ రాలేదు. టీవీలు, పేపర్లు, వేల కోట్ల రూపాయల వ్యాపారాలు కేసీర్ కుటుంబానికి వచ్చాయి..కాని పేదలకు డబల్ బెడ్రూం ఇళ్లు రాలేదు. ఏడాదికి 2 లక్షల ఇళ్లు కడితే పదేళ్లలో 20 లక్షల ఇళ్లు కట్టే అవకాశం కేసీఆర్‌కు ఉండేది. కాని పేదల ఆత్మగౌరవాన్ని పట్టించుకోలేదు..పేదలపైన ఆయనకు ప్రేమ లేదు. భూపాలపల్లి లో రైతు పోరాట బాట, కార్మికుల పోరు బాట నేను గతంలో నిర్వహించాను. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తున్నాం.. 22,500 కోట్లతో 4.5 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నాం.. అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పేదల ఆత్మగౌరవం పెరిగేలా, ఆడబిడ్డలు ఆశ్వీరధించేలా ఇందిరమ్మ ఇళ్లు రెండో విడత మంజూరు చేస్తాం. సరస్వతి పుష్కరాలు అద్భుతంగా నిర్వహించుకున్నాం. 1000 ఏళ్లు గుర్తుండేలా మేడారం ఆలయం నిర్మించాం. సమ్మక్క సారలమ్మ జాతరను అద్భుతంగా నిర్మించాం. జంపన్న వాగు నుంచి రామప్ప చెరువుకు నీళ్లు ఇచ్చే ప్రయత్నం చేస్తాం. కొండా సురేఖ, సీతక్క మేడారం జాతరను అద్భుతంగా నిర్వహించారు. 2027 లో రాబోయే గోదావరి పుష్కరాల సందర్భంగా బాసర నుంచి భద్రాచలం వరకు పర్యాటక ప్రాంతంగా 3,4 వేల కోట్లు ఖర్చు పెట్టి అభివృద్ధి చేస్తాం. గోదావరి పరివాక ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం. 10 ఏళ్లు కేసీఆర్ సీఎం గా, మూడు సార్లు ప్రధాని మోదీ గా ఉన్నారు.. కేసీఆర్ , మోదీ చూసి ఓటు వేయాలని బీఆర్ఎస్, బీజేపీ చెపుతున్నాయి.. గల్లీలో మోరీలు కేసీఆర్ వచ్చి తీస్తాడా..? కేసీఆర్, మోదీ బొమ్మలు చూపించి ఓట్లు అడగడానికే పనికి వస్తారు. పెళ్లి పెద్దను చూసి పిల్లను ఇస్తే సంసారం ఆగం అవుతుంది. కాంగ్రెస్ కు ఓటేస్తే మీ సమస్యలు పరిష్కారం అవుతాయి. ఎర్రవెల్లి పామ్ హౌస్ లో బోర్లా బొక్కలా పడుకున్న కేసీఆర్ మీకు నిధులు ఇవ్వడు. పదేళ్లు సీఎంగా ఉండి భూపాలపల్లి కి బైపాస్ రోడ్డు తీసుకురాలేదు. మోదీ ఏ నాడు భూపాలపల్లికి రాలేదు. కేసీఆర్, మోదీని చూసి ఓటు వేస్తే మోసపోతారు జాగ్రత్త. తెలంగాణ లో మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల కు 17,442 కోట్లు మంజూరు చేశాం. వరంగల్ ఉమ్మడి జిల్లాలోని మున్సిపాలిటీలకు 6116 కోట్లు మంజూరు చేశాం. భూపాలపల్లి మున్సిపాలిటీకి 92 కోట్ల నిధులు మంజూరు చేశాం. మున్సిపల్ శాఖ మంత్రిగా కేటీఆర్ తీరు తిక్కలోడు తిరునాళ్లకు పోయినట్లుంది . కేసీఆర్ ఇంటి ల్లిపాలికి పదవులు ఇచ్చుకున్నడు..కాని పేదలకు ఏమీ చేయలేదు. కాంగ్రెస్ కార్యకర్తలు గెలిపిస్తే గండ్ర వెంకటరమణారెడ్డి కేసీఆర్ సంకను చేరాడు. ఎవరకి వారు వాళ్లు తమ సామాజిక వర్గం పేరుతో నన్ను పిల్చుకున్నారు.. ఎవరు ఎలా పిలిచినా సంతోషిస్తా.. అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కిషన్ రెడ్డి కల్వకుంట్ల కిషన్ రావు గా మారి కేసీఆర్ ను అరెస్టు చేయకుండా అడ్డుపడుతున్నాడు. నేను ఏమైనా సీఎం నా అరెస్ట్ చేయడానికి అని కిషన్ రెడ్డి అంటున్నాడు. వేలకోట్ల ఆస్తులను పేదల కోసం దానం చేసిన సోనియా, రాహుల్ గాంధీ ని కేసుల పేరుతో సీబీఐ, ఈడీ పేరుతో తిప్పించి అమానించలేదా..? గాంధీ కుటుంబాన్ని మానసిక క్షోభ కల్గించిన మీకు ఉసురు తగలదా. రాహుల్ గాంధీని ఈడీ, సీబీఐ కేసులతో వేధిస్తున్నారు. గాంధీ కుటుంబంపైన ఈడీ , సీబీఐని ఉపయోగిస్తున్నప్పుడు కాళేశ్వరం పైన సీబీఐ విచారణకు పంపిస్తే ఎవరు అడ్డుకుంటున్నారు. ఫార్ములా ఈ రేస్ కేసులో కేటీఆర్ ను కాపాడుతుంది మీరు కాదా. కిషన్ రెడ్డి నల్లికుంట్ల మాటలు మాట్లాడుతున్నాడు. ఫెవికాల్ బంధం తో బీఆర్ఎస్ నాయకులు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులను కిషన్ రెడ్డి కంచె వేసి కాపాడుతున్నాడు.. అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్, కేటీఆర్, హరీస్ రావును అరెస్టు చేసే వరకు కల్వకుంట్ల కిషన్ రావు అనే పిలుస్తాం. కేసీఆర్‌కు దత్తపుత్రుడు కిషన్ రెడ్డి. ఫోన్ ట్యాపింగ్ తో ప్రతిపక్ష నాయకులు, జర్నలిస్టులు, జడ్జిలు, సినీతారలను వదలలేదు. భార్యభర్తలు ఫోన్లు విన్న పాపాత్ముడు ఎవరైనా ఉంటారా. వ్యాపారులను బ్లాక్ మెయిల్ చేశారు. వ్యాపారుల ఫోన్లు ట్యాప్ చేసి వారి మాటలు విని ఆస్తులురాయించుకున్నారని బీజేపీ ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి స్వయంగా చెప్పారు. ఇక నుంచి బీఆర్ఎస్ పార్టీ బ్లాక్ మెయిల్ రాజకీయ సమితి. టెలిఫోన్ ట్యాపింగ్ ద్వారా బ్లాక్ మెయిల్ చేసి వందల కోట్లు దోచుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎకౌంట్ లో 1500 కోట్లు ఎవడబ్బ సొమ్ము. వ్యాపారులను బెదిరించి భూములను రాయించుకున్నారు. చేసిన పాపాలు ఊర్కే పోవు.. చేసిన పాపాల ఊబిలో బీఆర్ఎస్ పార్టీ కూరుకుపోతుంది. కాంగ్రెస్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి.. బీఆర్ఎస్, బీజేపీ పార్టీ లు వేరు వేరు కాదు. బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలు బొమ్మ, బొరుసు లా.. బిల్లా రంగలా.. కాంగ్రెస్‌ను ఓడించాలని ప్రయత్నం చేస్తున్నాయి. భూపాలపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ ఎగరవేయాలి. దెబ్బ కు దెబ్బ కొడతాం. మీ తాతలు.. ముత్తాతలను తీసుకువచ్చి నా కాంగ్రెస్ కార్యకర్తలు వాళ్ల సంగతి చూస్తారు. మా అక్కలు దసర పండుగ రోజు పాలపిట్టల్లా కనిపిస్తున్నారు. బతుకమ్మ చీరలను బాయి కాడ పిట్టలను బెదిదరించడానికి కట్టారు. ఇందిరమ్మ చీర ను సారె రూపంలో మీ తమ్ముడు పెట్టాడు. ప్రతి యేడాది ఇందిరమ్మ చీరను సారె గా తప్పకుండా ఇస్తాం. ఆడబిడ్డల ఆశ్వీరాధం ఉంటే మోదీ, కేసీఆర్ తాత వచ్చినా ఓడిస్తాం.. అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఫోరెన్సిక్ ల్యాబ్ అగ్నిప్రమాదం వెనుక కుట్ర

**కుట్రపై కేంద్రం నిగ్గుతేల్చాలి..రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించాలి**

**బుడ్డ బిల్డింగ్‌లో మంటలు ఆర్పేందుకు మూడు గంటలు పట్టిందా..**

**మేమంతా మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఉండగా రేవంత్ రెడ్డి ఈ కుట్ర**

**దొంగతనం చేసి దొరికిపోవడం రేవంత్ రెడ్డికి అలవాటే**

**ఓటుకు నోటు కేసు విచారణ న్యాయస్థానంలో తుది దశకు వచ్చింది**

**చివరి దశలో ఆధారాలు మాయం చేయడానికి పన్నిన కుట్ర**

**చలికాలంలో ఎక్కడైనా అగ్ని ప్రమాదాలు జరుగుతాయా ?**

**ఫోరెన్సిక్ ల్యాబ్ అగ్ని ప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

## మీడియాను మేనేజ్ చేసి తిమ్మిని బమ్మి చేశారు



**ఫోరెన్సిక్ ల్యాబ్ అగ్ని ప్రమాదం వెనుక కుట్ర ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుమానం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డినే ల్యాబ్‌ను తగులబెట్టించాడని ప్రజలంతా భావిస్తున్నారని తెలిపారు. ఆధారాలు నాశనం చేసి కేసు నుంచి బయటపడాలని రేవంత్ రెడ్డి స్వయంగా కుట్ర పన్ని ఫోరెన్సిక్ ల్యాబ్‌లో ఆధారాలు లేపేసిండని విమర్శించారు.**

**వాస్తవం:హనుమకొండ:**

ఫోరెన్సిక్ ల్యాబ్ అగ్ని ప్రమాదం వెనుక కుట్ర ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుమానం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డినే ల్యాబ్‌ను తగులబెట్టించాడని ప్రజలంతా భావిస్తున్నారని తెలిపారు. ఆధారాలు నాశనం చేసి కేసు నుంచి బయటపడాలని రేవంత్ రెడ్డి స్వయంగా కుట్ర పన్ని ఫోరెన్సిక్ ల్యాబ్‌లో ఆధారాలు లేపేసిండని విమర్శించారు. హనుమ కొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. మేమంతా మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఉండగా రేవంత్ రెడ్డి ఈ కుట్ర చేశారని ఆరోపించారు.ఓటుకు నోటు కేసు జగద్విదితమని కేటీఆర్ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి 2015లో ఎమ్మెల్యేలను కొన డానికి వచ్చి రూ.50లక్షల బ్యాగుతో కెమెరాల ముందు దొరికాడని గుర్తుచేశారు. ఈ కేసు నుంచి బయటపడటానికే రేవంత్ రెడ్డి కుట్ర చేశాడని అన్నారు. ఓటుకు నోటు కేసు విచారణ న్యాయస్థానంలో తుది దశకు వచ్చిందని తెలిపారు. చివరి దశలో ఆధారాలు మాయం చేయడానికి పన్నిన కుట్ర అని అనుమానం వ్యక్తం చేశారు.చలికాలంలో అగ్ని ప్రమాదాలు జరుగుతాయా ..దొంగతనం చేసి దొరికిపోవడం రేవంత్ రెడ్డికి అలవాటే అని కేటీఆర్ విమర్శించారు. అగ్ని ప్రమాదాలు ఎప్పుడు జరుగుతాయి? చలికాలంలో ఎక్కడైనా అగ్ని ప్రమాదాలు జరుగుతాయా అని ఆయన నిలదీశారు. చలికాలం పొద్దున 10 గంటలకు అగ్ని ప్రమాదం జరిగిందట.. రేవంత్ రెడ్డి చెప్పే మాటలు మనం నమ్మాలా అని ప్రశ్నించారు. ఇది చేయించబడిన అగ్ని ప్రమాదం అని అన్నారు. తన క్రిమినల్ మనస్తత్వంతో రేవంత్ రెడ్డినే ల్యాబ్‌ను తగులబెట్టించాడని తెలిపారు.

**దొంగ, చీకటి ఏకమయ్యాయని కేటీఆర్ విమర్శిం చారు. ముఖ్యమంత్రే దొంగ అని అన్నారు. కేం ద్రంతో రేవంత్ రెడ్డి ఇన్ని రోజులు మేనేజ్ చేసుకు న్నాడని తెలిపారు. అమిత్ షా కాళ్లు పట్టుకుని అడుక్కున్నాడని పేర్కొన్నారు. చివరకు సాక్ష్యాధారా లను మాయం చేసే డెడ్లీ కుట్ర చేసిండని అన్నారు.**

బుడ్డ బిల్డింగ్‌లో మంటలు ఆర్పడానికి మూడు గంటలు పట్టిందా నేరాల విచారణలో ఫోరెన్సిక్ కీలక విభాగమని కేటీఆర్ తెలిపారు. వేలాది కేసుల వివరాలు అగ్గికి బుగ్గి అయ్యాయని పేర్కొన్నారు. ఎంతోమంది క్రిమినల్స్ తప్పించుకునే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. టీజీఎఫ్ఎస్ఎల్ ప్రకటన తూతూ మంత్రంగా ఉందని తెలిపారు. ఏం నష్టం జరగలేదంటూ డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఒక ఇన్‌స్పెక్టర్ నిజాయితీగా పనిచేశాడని చెప్పారు. ఉదయం 10 గంటలకు అగ్ని ప్రమాదం జరిగినట్లు ఎఫ్ఐఆర్‌లో స్పష్టంగా రాశారని తెలిపారు. మధ్యాహ్నం 3 గంటల దాకా మంటలు అదుపు చేయలేదని.. బుడ్డ బిల్డింగ్‌లో మంటలు ఆర్పడానికి మూడు గంటలు పట్టిందా అని ప్రశ్నించారు. సాక్ష్యా లన్నీ మాయం చేయడానికి పోలీసులు సహకరించారని అన్నారు. మూడు అంతస్తుల భవనంలో మంటలు ఆర్పడానికి మూడు గంటలు పడుతుందంటే నమ్మాలా అని ప్రశ్నిం చారు. మొదటి అంతస్తులో మంటలు ఆర్పడానికే మూడు గంటలా అని నిలదీశారు.

**మీడియాను మేనేజ్ చేసి తిమ్మిని బమ్మి చేశారు**

ముఖ్యమైన కేసుల సమాచారం అంతా మొదటి అంతస్తులోనే ఉందని తెలిపారు. ఉదయం 10 గంటలకు ఫోరెన్సిక్ ల్యాబ్‌లో ఎవరూ డ్యూటీలో లేరట.. మీడియాను మేనేజ్ చేసి తిమ్మిని బమ్మి చేశారని మండిపడ్డారు. ఏం జరగలేదని తప్పు అని ఒక ఇన్‌స్పెక్టర్ చెప్పారని తెలిపారు. సర్వర్ రూమ్ కూడా కాలిపోయిందని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారని చెప్పారు. సర్వర్‌లు కాలబెట్టినంక ఇంకేం ఉంటుందని కేటీఆర్ ప్రశ్నించారు. కుట్ర విజయవంతంగా పూర్తిచేశారని అన్నారు. 50 కంప్యూటర్లు తగలబడ్డాయని చెబుతున్నారని తెలిపారు. ఒక ప్రభుత్వం తమ ప్రభుత్వ కార్యాలయాన్ని తామే కాల్చిపారేయడం దేశంలో ఎక్కడా జరగదని విమర్శించారు.

**మేం సైంటిస్టులను తీసుకొని వస్తం.. మమ్మల్ని రానివ్వండి**

దొంగ, చీకటి ఏకమయ్యాయని కేటీఆర్ విమర్శించారు. ముఖ్యమంత్రే దొంగ అని అన్నారు. కేంద్రంతో రేవంత్ రెడ్డి ఇన్ని రోజులు మేనేజ్ చేసుకున్నాడని తెలిపారు. అమిత్ షా కాళ్లు పట్టుకుని అడుక్కున్నాడని పేర్కొన్నారు. చివరకు సాక్ష్యాధారాలను మాయం చేసే డెడ్లీ కుట్ర చేసిండని అన్నారు. ఇందులో కుట్రను కేంద్రం నిగ్గుతేల్చాలని కోరారు. రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇది కుట్రపూరి తంగా జరిగిందే.. ప్రమాదం కాదని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని వేల కేసుల ఆధారాలు బుగ్గి చేశారని కేటీఆర్ మండి పడ్డారు. నేరగాళ్లు, రేపిస్టు లు, దుర్మార్గులకు శిక్ష పడే అవకాశం లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. మేం సైంటి స్టులను తీసుకొని వస్తం.. మమ్మల్ని రానివ్వండి అని కోరారు. సీఎం రేవంత్ రెడ్డితో లాలూచీ లేకపోతే.. కేంద్రం ఎంక్వైరీ జరిపించాలని డిమాం డ్ చేశారు. ప్రధాని మోదీ వచ్చి ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని అంటాడని.. బడే భాయ్, ఛోటే భాయ్ బంధం లేకపోతే వెంటనే విచారణ చేయించాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణ ప్రజలు మార్పు కోరుతున్నారు

## ఎమ్మెల్సీ అంజిరెడ్డి

**వాస్తవం : ఆందోల్**



తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్, టీఆర్ఎస్ పాలనతో విసుగు చెంది మార్పు కోరుతున్నారని వచ్చేవి బిజెపి రోజులేనని ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులకే పట్టం కట్టబోతున్నారని బిజెపి నాయకులు ఎమ్మెల్సీ అంజిరెడ్డి అన్నారు. అందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ప్రచారం నిర్వహించిన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అందోల్‌లో మంత్రి ఉండి కూడా అభివృద్ధిలో జీరో ఉందని పేర్కొన్నారు. మంత్రి ఇలాకాలో ఆర్డిఓ ఆఫీస్ లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను కూడా మర్చిపోయిందన్నారు. రెండు లక్షల పూర్తి రుణమాఫీ అన్నారు. జాడలేదన్నారు, 15000 రైతు భరోసా అన్నారు, జాప్యం చేస్తున్నారన్నారన్నారు. ఇలా ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ఆయన విమర్శించారు. ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం పట్టణంలోని ఆయా వార్డులలో బిజెపి అభ్యర్థులు తరఫున ప్రచారం చేశారు. ఇందులో కూడా ఆయన నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పనుల పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఇన్చార్జి దుర్గా రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ గంగా జోగినాథ్ రాష్ట్ర నాయకులు పల్వట్ల జగదీశ్వర్, నాయకులు ప్రభాకర్ గౌడ్ ,సుమన్, శివశంకర్, ఆంజనేయులు యాదవ్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

### జోగిపేట హౌసింగ్ బోర్డ్‌కు

# మంత్రి వరాల జల్లు

**హౌసింగ్ బోర్డ్, అందోల్‌లో మంత్రి ఎన్నికల ప్రచారం**



**వాస్తవం:అందోల్:** అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో మంత్రి దామోదర్ రాజనర్సింహ వరాల జల్లు కురిపించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన హౌసింగ్ బోర్డ్ కాలనీలో ప్రచారం చేసిన అనంతరం మాట్లాడారు. ఐదారు దశాబ్దాల క్రితం మా నాన్న గారైన మాజీ మంత్రి రాజనర్సింహంలో హౌసింగ్ బోర్డ్ కాలనీ ఏర్పడిందని దీనికోసం మేము ఎంతైనా చేస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే రెండు కోట్ల రూపాయలతో హౌసింగ్ బోర్డ్ అనుసంధానం చేస్తూ చెరువు కట్ట సుందరి కరణ పనులు నడుస్తున్నాయని, తెలిపారు, అలాగే అక్కడ చిల్డ్రన్ పార్కులు, మినరల్ వాటర్ ప్లాంట్ లు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తా అన్నారు. ట్యాంక్ బండ్‌ను మరిపించే రీతిలో హౌసింగ్ బోర్డ్‌ను డెవలప్మెంట్ చేస్తామన్నారు. దీనికి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలన్నారు. అనంతరం ఆయన ఆందోలులోని 4, 5, 6, 7, 8 వార్డులలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం చేశారు అక్కడ ప్రచారం చేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జగన్ మోహన్ రెడ్డి, సురేందర్ గౌడ్, సురోత్తం రెడ్డి, తుపాకుల సునీల్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపోల్స్‌కి కౌంట్ డౌన్

## నేటి సాయంత్రం మైక్‌లకు మూగనోము

**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**




రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల, వే ములవాడ మున్సిపల్ ఎన్నికల ప్రచారా నికి కౌంట్ డౌన్ లోకి చేరడంతో ప్రచా రాన్ని అభ్యర్థులు ముమ్మరం పరిచారు. సిరిసిల్ల మున్సిపల్ 39 వార్డులకు, వేములవాడ మున్సిపల్ 28 వార్డులకు అధికారులు 117 పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అధికారులు నిర్ధారించారు.

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి కౌంట్ డౌన్ లోకి చేరడంతో ప్రచారాన్ని అభ్యర్థులు ముమ్మరం పరిచారు. సిరిసిల్ల మున్సిపల్ 39 వార్డులకు, వేములవాడ మున్సిపల్ 28 వార్డులకు అధికారులు 117 పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అధికారులు నిర్ధారించారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ వార్డు బరిలో 170 మంది ఉన్నారు. ఎన్నికల నిర్వహణకు ఎన్నికల అధికారులు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలోని లక్ష 20 వేలుకుపైగా ఓటర్లు ఓటు హక్కును వినిపించేలా అన్నీ ఏర్పాటు చేశారు.పోలింగ్ కోడ్ అమలులో ఉండగా నగదు, ఆభరణాలు రవాణా చేయకుండా ఎస్ ఎస్ టి చెక్ పోస్ట్ లు ఏర్పాటుచేసి రేయింబవళ్ళు తనిఖీ నిర్వహిస్తున్నారు. జిల్లాలోని రగుడు, తంగళ్లపల్లి, కోనాయపల్లి, కొదురుపాక, ఆరెపల్లి, అగ్రహారం లో ఎస్ ఎస్ టి చెక్ పోస్ట్ ఏర్పాటుచేసి తనిఖీలు చేపట్టారు. రగుడు, తంగళ్ళపల్లి చెక్ పోస్ట్‌లో నగదుతో పాటు, వెండి ఆభరణాలను పట్టుకొని స్వాధీన పరిచారు. సిరిసిల్లలో భారీ మద్యాన్ని పట్టుకొని సీజ్ చేశారు. మున్సిపల్ ఎన్నికల అభ్యర్థులకు ఈ నెల 4 న గుర్తులు కేటాయించగా ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఎన్నికల ప్రచారం ముగిస్తుండగా మరింత ప్రచారాన్ని ముమ్మరం చేశారు. కాంగ్రెస్ పార్టీ, బిఆర్ ఎస్ పార్టీ, బిజెపి పార్టీ అభ్యర్థులను ఎన్నికల్లో నియమించగా ఆయా పార్టీల నాయకులు ఎన్నికల ప్రచారాన్ని ఉధృత పరిచారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పీఠం కైవసం చేసుకునేందుకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ తమ తమ అభ్యర్థులను గెలిపించేందుకు విస్తృత ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల ప్రచారానికి సోమవారం సాయంత్రం ఎన్నికల ప్రచారానికి తెరపడునుంది. ఎన్నికల మైకులు మూగనోము పడవనుంది. ఈనెల 11న నిర్వహించే మున్సిపల్ ఎన్నికలకు ఎన్నికల అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సం ఘటనలు జరగకుండా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఆధ్వర్యంలో వేములవాడ ఎఎస్పీ రుత్విక్ సాయి, సిరి సిల్ల డిఎస్పీ కె నాగేంద్ర ఆధ్వర్యంలో పోలీసు బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఒకే రోజు ఎన్నికల ప్రచారానికి అవకాశం ఉండగా రాజకీయపక్ష నాయకులు తమ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని గడపగడపన ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఎన్ని కల నిర్వహణకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంఛార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమా అగ్రవాల్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ప్రశాంత ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు.

### ఇంగ్లండ్ కష్టంగా..

### 4 పరుగుల తేడాతో గెలుపు..

# పోరాడి ఓడిన నేపాల్

**ముంబై:** టీ20 ప్రపంచకప్‌లో సంచనాలు సృష్టించేందుకు వచ్చిన చిన్న జట్లు ఆ దిశగా అగ్రస్థాయి జట్లకు ఊహించని షాకులిస్తున్నాయి. మొదటి రోజే నెదర్లాండ్స్, యూఎస్ఏ జట్ల పోరాట పటిమతో స్ఫూర్తి పొందిన నేపాల్.. రెండుసార్లు చాంపియన్ ఇంగ్లండ్‌ను వణికించింది. ఇరుజట్ల మధ్య ముంబైలోని వాంఖడే వేదికగా ఆఖరి బంతి వరకూ హోరాహోరీగా సాగిన గ్రూప్–సీ మ్యాచ్‌లో ఇంగ్లిష్ జట్టు చావు తప్పి కన్ను లొట్టపోయిన చందంగా 4 పరుగుల స్వల్ప తేడాతో నేపాల్‌పై గెలిచింది. బ్రూక్ సేన నిర్దేశించిన 185 పరుగుల ఛేదనలో ఆ జట్టు.. నిర్ణీత ఓవర్లలో 180/6 వద్దే ఆగిపోయి తృటిలో సంచలనాన్ని నమోదుచేసే సువర్ణావకాశాన్ని చేజార్చుకుంది.దీపేంద్ర సింగ్ (44), కెప్టెన్ రోహిత్ (39), లోకేశ్ (39) పోరాడారు. అంతకుముందు మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్.. జాకబ్ బెతెల్ (55), కెప్టెన్ హ్యారీ బ్రూక్ (52), విల్ జాక్స్ (39లి) రాణించడంతో 20 ఓవర్లలో 184/7 స్కోరు చేసింది. బ్యాట్‌తో పాటు బంతితోనూ ఒక వికెట్ తీసిన జాక్స్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది. మ్యాచ్‌ను చూసేందుకు నేపాలీలు భారీ స్థాయిలో వాంఖడేకు రావడం విశేషం.పటిష్టమైన బౌలింగ్‌ను ఎదుర్కొనే క్రమంలో 42 పరుగులకే రెండు కీలక వికెట్లు కోల్పోయినా నేపాల్ పోరాడింది. దీపేంద్ర సింగ్, రోహిత్ మూడో వికెట్‌కు 54 బంతుల్లోనే 82 రన్స్ జోడించి ఆ జట్టును పోటీలోకి తెచ్చారు. కానీ రెండు ఓవర్ల వ్యవధిలోనే ఈ ఇద్దరూ పెవిలియన్ చేరడంతో నేపాలీలు ఒకింత నిరాశే ఎదురైంది. అయితే ఆరో స్థానంలో క్రీజులోకి వచ్చిన లోకేశ్ వీరోచితంగా పోరాడాడు. 17 ఓవర్లలో 139/4గా ఉన్న ఆ జట్టు.. విజయానికి అత్యంత చేరువగా వచ్చిందంటే అది అతడి పోరాటమే.ఆర్చర్ 18వ ఓవర్లో రెండు భారీ సిక్సర్లు కొట్టిన అతడు.. వుడ్ తర్వాతి ఓవర్లోనూ రెండు బౌండరీలు బాది బ్రూక్ సేనకు చెమటలు పట్టించాడు. అతడి బాదుడుతో నేపాల్ విజయ సమీకరణం 6 బంతుల్లో 10 రన్స్‌గా మారింది. అయితే చివరి ఓవర్ వేసిన సామ్ కరణ్.. యార్కర్లతో కట్టడిచేసి 5 రన్స్ మాత్రమే ఇచ్చి ఇంగ్లండ్ పరువు కాపాడాడు. లేకుంటే ఇంగ్లండ్‌కు మరో 2009 ఉదంతం (నెదర్లాండ్స్‌పై ఓటమి) తప్పకపోయేది!